ప్రజాశక్తి

మంగళవారం 23 డిసెంబర్ 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

సెమీ క్రిస్మస్ వేడుకలు

జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామితో పాటు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, కలెక్టర్ పి.రాజాబాబు, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జిల్లా రెవెన్యూ అధికారి బి.చినఓబులేసు పాల్గొన్నారు.

- ప్రజాశక్తి, ఒంగోలు కలెక్టరేట్

నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

బాపట్ల జిల్లా అభివృద్ధికి

పర్యాటక రంగం కీలకం

6లో

కార్పొరేట్ల కోసమే

'ఉపాధి' చట్టం నిర్వీర్యం

- రాష్ట్రాల హక్కుల్ని లాక్కునేందుకే కేంద్ర ప్రభుత్వ యత్నం..
- మారిన చట్టంతో గ్రామీణ జీవితం మరింత దుర్భరం
- మోడీ విధానాలకు వ్యతిరేకంగా మరో స్వాతంత్ర్య ఉద్యమం
- కలెక్టరేట్ వద్ద వామపక్షాల భారీ నిరసన

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఏకపక్షంగా మార్చిందని, ఈ మార్పులు గ్రామీణ ప్రజల జీవితాలను మరింత దుర్భరంగా మారుస్తాయని వామపక్ష నేతలు తీవ్రంగా విమర్శించారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ఎదుట వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు .సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.వెంకట్రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ, సిపిఎంఎల్, సిపిఎం ఎల్ న్యూ డెమోక్రసీ నేతలు పాల్గొని.. ఎటువంటి పార్లమెంటరీ చర్చలు లేకుండానే బిల్లును ఆమోదించి చట్టాన్ని స్కీమ్‌గా మార్చడం ప్రజాస్వామ్య విరుద్ధమని తీవ్రంగా మండిపడ్డారు. ప్రజాసంపదను కార్పొరేట్లకు దోచిపెట్టేందుకు మోడీ ప్రభుత్వం చట్టాలను కార్పొరేట్లకు అనుకూలంగా మారుస్తూ రాజ్యాంగ హక్కులను కాలరాస్తుందని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకునేందుకు మరో స్వాతంత్ర్య ఉద్యమం 2లో

సంకల్ప బలంతో

ఏదైనా సాధ్యమే..

- రాష్ట్ర అభివృద్ధిలో పోలీసుల పాత్ర కీలకం
- కానిస్టేబుళ్ల శిక్షణను ప్రారంభించిన హోం మంత్రి అనిత

మాట్లాడుతున్న హోం మంత్రి వంగలపూడి అనిత

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సంకల్ప బలం ఉంటే ఏదైనా సాధించవచ్చని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. పట్టుదలతో ఉద్యోగాలు సాధించిన వారు శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకుని అదే స్ఫూర్తితో విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. పోలీస్ కానిస్టేబుళ్ళుగా ఎంపికైన వారికి శిక్షణ ప్రారంభ కార్యక్రమం సోమవారం ఒంగోలు పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా హోంమంత్రి వంగలపూడి అనితతో పాటు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, కలెక్టర్ పి.రాజాబాబు, ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు, పిటిసి ప్రిన్సిపల్ జిఆర్ రాధిక,, ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ డీసీపీ (అడ్మిన్), కెజివి సరిత, నగర మేయర్ గంగాడ సుజాత పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ రాష్ట్ర అభివద్ధిలో పోలీసుల పాత్ర కీలకమన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పోలీసు ఉద్యోగులకు శిక్షణను ఇస్తున్నట్లు తెలిపారు. సైబర్ క్రైమ్, నార్కోటిక్స్ కట్టడి వంటి అంశాలపై అవగాహన పెంచుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని శిక్షణ తీసుకోబోతున్న వారికి 2లో

పిటిసి వంట గదిలో గరిట పట్టిన హోం మంత్రి అనిత

రమాదేవికి ఉత్తర్వులను అందజేస్తున్న ట్రిబ్యునల్ చైర్మన్, ఆర్డీవో లక్ష్మీప్రసన్న

ఆస్తి కోసం..

రికార్డుల్లో అమ్మనే చంపేశాడు.!

- తల్లి బతికుండగానే చనిపోయినట్లు పత్రాలు సృష్టి
- తప్పుడు పత్రాలతో వేరే వ్యక్తికి భూమి రిజిస్ట్రేషన్
- అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసిన ఆర్డీవో లక్ష్మీప్రసన్న

ఆస్తి కోసం కన్నతల్లి బతికుండా చనిపోయినట్లు కొందరు అధికారుల సహకారంతో సర్టిఫికెట్లు సృష్టించాడు ఓ ప్రబుద్ధుడు. తల్లి పేరుతో ఉన్న భూమిని తప్పుడు పత్రాలతో వేరే వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేశాడు. విషయం తెలుసుకున్న ఆ తల్లి.. తల్లిదండ్రులు, సీనియర్ పౌరుల పోషణ, సంక్షేమ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించింది. ట్రిబ్యునల్ చైర్మన్, ఒంగోలు ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టారు. అక్రమంగా జరిగిన రిజిస్ట్రేషన్‌ను రద్దు చేశారు. తల్లి పోషణకు కుమారుడు ప్రతి నెలా రూ.15 వేలివ్వాలని ఆదేశించారు. అతనికి సహకరించిన రెవెన్యూ అధికారులపై తగు చర్యలకు సిఫార్సు చేశారు. 8లో

కార్పొరేట్ల కోసమే 'ఉపాధి' చట్టం నిర్వీర్యం

(మొదటిపేజీ తరువాయి)

వంటి పోరాటం చేయవలసిన ఆవశ్యకత ఉందని నేతలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్.కె.మాబు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం అమలులోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా సుమారు రూ.9 లక్షల కోట్ల మేర గ్రామీణాభివద్ధి పనులు జరిగాయని తెలిపారు. కాలువలు, చెరువులు, రహదారులు, కుంటలు అభివద్ధి చెంది గ్రామీణ ప్రజలకు కనీస జీవన భద్రత చేకూరటంతో పాటు దేశ ఆర్థికాభివద్ధికి దోహదపడినట్లు విశ్లేషించారు. అయితే బిజెపి ప్రభుత్వం ఈ చట్టాన్ని నిర్వీర్యం చేయాలనే ఉద్దేశంతో నిధుల కోతలు విధిస్తూ, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలు ముందుగా 40 శాతం నిధులు డిపాజిట్ చేయాలన్న నిబంధన తెచ్చిందని విమర్శించారు. ఇది రాష్ట్రాలపై భారాన్ని మోపి పథకాన్ని అమలు కాకుండా చేసే కుట్రేనన్నారు. రైతులు, కూలీల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్న బిజెపి ప్రభుత్వం నిజంగా రైతుల పట్ల చిత్తశుద్ధి కలిగి ఉంటే పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ఆత్మహత్యలను అరికట్టాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం చేపట్టిన మనువాద చర్యలకు వ్యతిరేకంగా మరో స్వాతంత్ర్య ఉద్యమం తరహా పోరాటం చేయవలసిన సమయం ఆసన్నమయినట్లు పేర్కొన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.ఎల్. నారాయణ మాట్లాడుతూ.. యూపీఏ1 ప్రభుత్వ హయాంలో వామపక్షాల ఒత్తిడితో ఈ చట్టం అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతి బడ్జెట్‌లో నిధులు కోతలు విధిస్తూ చట్టాన్ని నీరుగార్చుతోందన్నారు. సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి డివిఎన్ స్వామి మాట్లాడుతూ పనిలేని కాలంలో పనికల్పించే లక్ష్యంతో నిర్దేశించిన చట్టాన్ని పాలక పార్టీలు తమ ఇష్టానుసారంగా అమలుచేసి రైతులు కూలీల మధ్య వైరుధ్యాలు సృష్టించి నిర్వీర్యం చేసినట్లు ఆరోపించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడం వెనుక రాజకీయ కుట్ర ఉందని ఆరోపించారు. స్వాతంత్ర్య పోరాటంలో పాత్ర లేని బిజెపి గాంధీ వారసత్వాన్ని ప్రజల మదిలోంచి తొలగించాలనే దురుద్దేశంతో ఈ మార్పులు చేసిందన్నారు.సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ.. కేంద్రం తీసుకొచ్చిన మార్పులతో రైతు కూలీలు మరింత దారుణమైన జీవితం గడపాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులుకూలీలు ఐక్యంగా ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకునేందుకు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సి హెచ్ సాగర్ మాట్లాడుతూ గతంలో గ్రామీణ పనుల ఎంపిక, కూలీల వివరాలు, సామాజిక ఆడిట్ వంటి హక్కులు రాష్ట్రాలకు ఉండేవని, ఇప్పుడు స్కీం పేరుతో అన్ని అధికారాలను కేంద్రం తన చేతుల్లోకి తీసుకుందని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్, వ్యవసాయ కార్మిక సంఘాలు, పిడిఎస్యు తదితర సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలి అని వామపక్ష నేతలు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎంఎల్ రాష్ట్ర అధికార ప్రతినిధి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, సిపిఎం కార్యదర్శివర్గసభ్యులు జీవీ కొండారెడ్డి, సీనియర్ నాయకులు పమిడి వెంకటరావు, సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ శ్రీనివాసరావు, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి, కొత్తకోట వెంకటేశ్వర్లు, నల్లూరి మురళి, సిపిఐ ఎంఎల్ నాయకులు ఎస్ లలిత కుమారి, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఆన్‌లైన్ తొలగించాలని.. గ్రీవెన్స్‌లో వినతి

ప్రజాశక్తి-మార్కాపురం

తాము హక్కు కలిగిన భూములను అధికార పార్టీ నేతల ఒత్తిడితో అక్రమంగా ఆన్‌లైన్ చేసుకుని హక్కులు పొందారని రిటైర్డ్ టీచర్ దుగ్గెంపూడి పిచ్చిరెడ్డి ఆరోపించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నాటి గ్రీవెన్స్‌లో సబ్ కలెక్టర్ ఎం వెంకటశివరామిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. పెద్దారవీడు మండలంలోని తోకపల్లి రెవెన్యూ ఇలాఖాలో సర్వే నెంబర్ 3/1ఎ1లోఓ 0.54 సెంట్ల భూమిలో తమకు హక్కులు ఉన్నాయన్నారు. ఇదే భూమి ఖరీదు కావడంతో టిడిపి నేత ఒకరు అక్రమంగా ఆన్‌లైన్ చేసుకున్నారని అన్నారు. దీనిపై విచారణ చేపట్టాలని, తమకు న్యాయం చేయాలని పిచ్చిరెడ్డి కోరారు.

సంకల్ప బలంతో ఏదైనా సాధ్యమే..

(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖమంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. యూనిఫారం వేసుకున్న వారు ప్రజల్లో విశ్వాసం, నమ్మకం పెరిగేలా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజలు అన్నీ గమనిస్తూ ఉంటారని, తప్పులకు అవకాశం ఇవ్వకుండా చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తూ ఉన్నత స్థానాలకు ఎదగాలని మంత్రి పిలుపునిచ్చారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ 'పోలీస్ కానిస్టేబుల్ స్థానం పోలీస్ వ్యవస్థకు వెన్నెముక లాంటిదని, 9 నెలల శిక్షణను జీవితాన్ని తీర్చిదిద్దుకునే అవకాశంగా భావించి, క్రమశిక్షణ, నిజాయితీతో ప్రజల నమ్మకం పొందే పోలీసులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఒంగోలు మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్న పట్టుదలతో ఈ స్థాయికి వచ్చారని, ఇదే స్ఫూర్తితో మంచి అధికారిగా గుర్తింపు పొందేలా ఎదగాలని సూచించారు. కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ క్రమశిక్షణ, వత్తి నైపుణ్యం, ప్రజల విశ్వాసం పోలీస్ శాఖకు కీలకమన్నారు. పరిపాలన-పోలీస్ సమన్వయం అవసరమని వివరించారు, ఉద్యోగం సాధించిన వారందరికీ అభినందనలు తెలియజేశారు. ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ ఒంగోలు పిటిసికి తూర్పుగోదావరి జిల్లా నుండి ఎంపికైన 193 మందిని శిక్షణకు కేటాయించారన్నారు. వారందరికీ శుభాకాంక్షలు తెలియచేసారు. ట్రైనింగ్ కు వచ్చిన వారిలో ఎక్కువ మంది గ్రాడ్యుయేట్స్, పోస్ట్- గ్రాడ్యుయేట్స్, టెక్నికల్ కోర్సులు చేసిన వారు ఉన్నారన్నారు. పోలీస్ శాఖ ఇతర అన్ని విభాగాల కన్నా భిన్నమైందని, పోలీస్ శాఖలో గౌరవం, బాధ్యతతో కూడుకున్నదన్నారు.

పోలీస్ శాఖలో ముందుకు సాగాలంటే, ప్రజలకు ఏ విధంగా సేవ చేస్తున్నామన్నది పనితీరుపైనే ఆధారపడి ఉంటుందన్నారు. ఖాకీ యూనిఫారమ్ ధరించడం గర్వంతో పాటు బాధ్యతను కూడా పెంచుతుందన్నారు. సేవా జీవితంలో కష్ట,సుఖాలు తప్పవని, శిక్షణ కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఆశించే విధంగా సమాజానికి ఏమి కావాలో నేర్పించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణార్థులకు నాణ్యమైన శిక్షణ అందించేందుకు ఇండోర్, ఔట్‌డోర్ ఏర్పాట్లు చేశామని, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో, ఆత్మవిశ్వాసంతో, ధైర్యంగా ఉండి కష్టంతో కాకుండా ఇష్టంతో శిక్షణను పూర్తి చేయాలన్నారు. పిటిసి ప్రిన్సిపల్ జి.ఆర్.రాధిక మాట్లాడుతూ ఈ ట్రైనింగ్‌కు 498 మహిళా కానిస్టేబుల్స్‌ను కేటాయించినట్లు తెలిపారు. వీరు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాల నుంచి వచ్చినవార. వీరిలో ఎక్కువమంది డిగ్రీ అర్హత కలిగినవారు ఉన్నారన్నారు. కార్యక్రమంలో పిటిసి వైస్ ప్రిన్సిపాల్ డి .లక్ష్మణ్ కుమార్, డిఎస్పీ లు ప్రముఖులు పాల్గొన్నారు.

NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.60/2025

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ...DISPUTANT
AND
MR.G.SRINIVASA RAO AND OTHERS ....OPPONENTS

TO,
OPPONENT NO.3.
MR.MUNNAM DURGA PRASADA REDDY, S/O.M.SRIMANNARAYANA, OCC:DIRECTOR M/S.SRI SAI DEFENCY ACADEMY, SL ROAD, BAPATLA. R/O.D.NO.1-11-29, RAMA KRISHNAPURAM, RAILPET, BAPATLA.

Please take notice that the above dispute is filed against Opponent No.3 of you and 6 others for recovery of Rs. 16,90,230/- (Rupees Sixteen Lakhs Ninety Thousand Two Hundred and Thirty Only) and the same is posted to 30-12-2025 for the appearance of you i.e., Opponent No.3 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)
G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.60/2025

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ...DISPUTANT
AND
MR.G.SRINIVASA RAO AND OTHERS ...OPPONENTS

TO,
OPPONENT NO.5: MR.THAPPETA PRABHAKARA RAO, S/O.ISRAEL, W/AS.HEAD MASTER, PRIMRY MPP SCHOOL, MARELLA (HW), MUNDLAMURU (M), PRAKASAM DIST. R/O.F.NO.102, SHALEM ENCLAVE, CLOUGHPET, 3RD LANE, NEAR CLOUGH STATUE, ONGOLE. PRAKASAM DIST.CELL NOS.9959103106 AND 7569289885.

Please take notice that the above dispute is filed against Opponent No.5 of you and 6 others for recovery of Rs. 16,90,230/- (Rupees Sixteen Lakhs Ninety Thousand Two Hundred and Thirty Only) and the same is posted to 30-12-2025 for the appearance of you i.e., Opponent No.5 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)
G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

CHANGE OF SURNAME

I, **VIREPALLI SIVARAVAMMA** (Old Surname), W/o. **VENKATACHARI**, Resident of Kandukur Village, Kandukur Mandal, SPSR Nellore Dt , Andhra Pradesh have changed my Surname from **VIREPALLI SIVARAVAMMA to VEEREPALLI SIVARAVAMMA** as per affidavit dated 04-07-2023 before public Notary, Kandukur

డాక్యుమెంట్ పోయినది

నా క్లయింటు అయిన విజయవాడ, కానూరు నివాసి, అప్పికట్ల అశ్వని, D/o. లేట్ అప్పికట్ల రాజేంద్రప్రసాద్, తన తండ్రి పేరుతో చల్లపల్లి గ్రామ రీ సర్వే నెంబర్ 199లో గల 240 చదరపు గజాలకు సంబంధించిన ఒరిజినల్ రిజిస్ట్రేషన్ సేల్ డీడ్ (Document No. 483/2004 of S.R.O. Challa palli) పోయినది. నా క్లయింట్ చీరాల లోని ఆమె బంధువులు ఇంటికి తేది: 18-12-2025న వచ్చి చీరాలలోని గడియారం స్తంభం సెంటర్‌లో జిరాక్స్ తీయించేందుకు వెళ్ళుచుండగా సదరు ఒరిజినల్ సేల్ డీడు పోయినది. ఈ డాక్యుమెంటు ఎవరికైనా దొరికిన యెడల కింది తెలిపిన నా ఫోన్ నెంబర్‌కు సంప్రదించి ఇవ్వగలరు.

ఇట్లు
ఆసాది సతీష్ రెడ్డి, B.A., L.L.B.
అడ్వకేట్, చీరాల,
Cell: 7207775356.

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE (SENIOR DIVISION) : BAPATLA
I.P. No. 18/2025

Between:
Smt. Asodi Varalakshmi ...Petitioner
And
Mahindra and Mahinidra Financial Services Limited, a financial institution, having its registered office at Gateway Building, Apollo Bunder, Mumbai-400 001 and 4 others ...Respondents

1) Mahindra and Mahinidra Financial Services Limited, a financial institution, having its registered office at Gateway Building, Apollo Bunder, Mumbai-400 001.
2) Mahindra and Mahinidra Financial Services Limited, a financial institution, having its registered office at Gateway Building, Apollo Bunder, Mumbai-400 001 and its corporate office at B-Wing, 3ª Floor, Agastya Corporate Park, Piramal Amiti Building, Sunder Baug Lane, Kamani Junction, Kurla West, Mumbai - 400 070.
3) Shriram Finance Limited, rep. by its authorized Officer /Signatory, Sri Towers, Plot No. 14A, South Phase, Industrial Estate, Guindy, Chennai - 600 032.
4) Shriram Finance Limited, rep. by its authorized Officer /Signatory, Bapatla Branch, Bapatla.5) The Official Receiver, District Court Premises, Guntur ...Respondents

పై నెంబరు పిటీషన్‌లో పిటిషనర్ అయిన అసోది వరలక్ష్మి, భర్త పోలిరెడ్డి గారు రెస్పాండెంట్స్ అందరి దగ్గర అప్పులు తీసుకుని యున్నారు. ఆ అప్పులు తీర్చలేక పై కోర్టులో డేటార్ ఐ.పి. నెంబర్ 18/2025 (అనగా దివాళా పిటీషన్) దాఖలు చేసుకుని ఉన్నారు. ఇంకా ఎవరైనా ఆసోది వరలక్ష్మికు అప్పులు ఇచ్చియున్న యెడల శ్రీ కోర్టు వారి ఎదుట ది. 24.12.2025న ఉదయం గం. 10.30 ని॥లకు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో పిటీషన్ కోరిన విధముగా శ్రీ కోర్టు వారు తీర్మానం చేసెదరు.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా తేది: 24-12-2025

ఇట్లు,
ఎస్. రవీంద్ర బాబు, న్యాయవాది,
బాపట్ల, సెల్: 9440110161.

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
ఓ.యస్.నెం.435/2023

మధ్యలో :
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొప్పోలు బ్రాంచి, ఒంగోలు మండలం, ప్రకాశం జిల్లా, తరపున బ్రాంచ్ మేనేజర్ ...వాది
మరియు
ఎగ్గోని సుధాకర్, మరొకరు ...ప్రతివాదులు

టు :-
1వ ప్రతివాది :
ఎగ్గోని సుధాకర్, తండ్రి వెంకటయ్య,
డోరు నెం.40-16-13, 4వ లైను, గోపాల్‌నగర్,
ఒంగోలు టౌన్, ప్రకాశం జిల్లా.
ప్రస్తుత నివాసం - డోరు నెం.42-107-56,
యన్.టి.ఆర్. కాలనీ, 2వ లైను, ఒంగోలు, ప్రకాశంజిల్లా.
2వ ప్రతివాది :
చేజర్ల పద్మజ, భర్త కోటేశ్వరరావు,
అల్లూరు గ్రామం, కొత్తపట్నం మండలం,
ప్రకాశం జిల్లా - 523182.

పై నంబరు దావాలో 1 మరియు 2 ప్రతివాదులు అయిన మీకు ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా దావా సమన్లు నోటీసులు పంపిననూ, వాటిని తీసుకొన నందున కోర్టువారు మీకు దావా సమను నోటీసులు జారీచేయు నిమిత్తము తేది 24.12.2025న వాయిదా వేసి సదరు వాయిదాను ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున మీరు పై తెలిపిన వాయిదా రోజున ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయముగా గానీ, లేదా న్యాయవాది ద్వారా గానీ, పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచు కొనగలరు. లేని యెడల కోర్టువారు మీకు పరోక్షముగా తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 24-12-2025.

ఇట్లు
సి.బాలవర్ధిరాజు, M.B.A., LL.B.,
జె.అనిల్ కుమార్, M.A., LL.B.,
వాది తరపున న్యాయవాదులు,
ఒంగోలు, ప్రకాశం జిల్లా.
సెల్ : 9290774633.

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
ఓ.యస్.నెం.189/2023

మధ్యలో :
కెనరా బ్యాంక్ (ఎరస్ట్‌వైల్ సిండికేట్ బ్యాంక్), మద్దిపాడు బ్రాంచి, మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా, తరపున బ్రాంచ్ మేనేజర్ ...వాది
మరియు
రావూరి సుజాత & 3 వగైరా ...ప్రతివాదులు

టు :-
1వ ప్రతివాది :
రావూరి సుజాత, భర్త (లేటు) రావూరి
హనుమంతరావు, డోరు నెం.7-332/17,
పీర్లమాన్యం 4వ లైను, యస్.యస్.యన్.డిగ్రీ కాలేజీ
దగ్గర, ఒంగోలు, ప్రకాశం జిల్లా - 523002.
2వ ప్రతివాది :
రావూరి అమర్‌నాథ్, తండ్రి (లేటు) రావూరి
హనుమంతరావు, డోరు నెం.7-332/17,
పీర్లమాన్యం 4వ లైను, యస్.యస్.యన్.డిగ్రీ కాలేజీ
దగ్గర, ఒంగోలు, ప్రకాశం జిల్లా - 523002.
3వ ప్రతివాది :
రావూరి మూర్తి, తండ్రి (లేటు) రావూరి
హనుమంతరావు, డోరు నెం.7-332/17,
పీర్లమాన్యం 4వ లైను, యస్.యస్.యన్.డిగ్రీ కాలేజీ
దగ్గర, ఒంగోలు, ప్రకాశం జిల్లా - 523002.
4వ ప్రతివాది :
రావూరి ఇందిరమ్మ భర్త (లేటు) రావూరి
నాగేశ్వరరావు, రాచవారిపాలెం గ్రామం, మద్దిపాడు
మండలం, ప్రకాశం జిల్లా.

పై నంబరు దావాలో 1 టు 4 ప్రతివాదులు అయిన మీకు ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా దావా సమన్లు నోటీసులు పంపిననూ, వాటిని తీసుకొననందున కోర్టువారు మీకు దావా సమను నోటీసులు జారీచేయు నిమిత్తము తేది 26.12.2025న వాయిదా వేసి సదరు వాయిదాను ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున మీరు పై తెలిపిన వాయిదా రోజున ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయముగా గానీ, లేదా న్యాయవాది ద్వారా గానీ, పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచు కొనగలరు. లేని యెడల కోర్టువారు మీకు పరోక్షముగా తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 26-12-2025. **ఇట్లు**
సి.బాలవర్ధిరాజు, M.B.A., LL.B.,
జె.అనిల్ కుమార్, M.A., LL.B.,
వాది తరపున న్యాయవాదులు,
ఒంగోలు, ప్రకాశం జిల్లా.
సెల్ : 9290774633.

హత్యకేసులో నిందితుడు అరెస్టు

- వివరాలు వెల్లడించిన డిఎస్‌పి

ప్రజాశక్తి-శింగరాయకొండ

డబ్బులు ఇవ్వలేదన్న కోపంతోనే సెక్యూరిటీ గార్డును ఆయన స్నేహితుడే హత్య చేసినట్లు ఒంగోలు డిఎస్‌పి రాయపాటి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక సిఐ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్‌పి వివరాలు వెల్లడించారు. టంగుటూరు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో యనమనమంద వెంకట రమణయ్య(55) సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 26న వెంకటరమణయ్య ఇంటికి ఉలవపాడు మండల చాకిచెర్ల గ్రామానికి చెందిన స్నేహితుడు తాతా ఏడుకొండలు వచ్చాడు. తనకు బాకీ ఉన్న రూ.7వేల నగదు ఇవ్వాలని రమణయ్యను అడిగాడు. గతంలో ప్యాక్టరీలో పనిచేసిన దానికి సంబంధించిన పిఎఫ్ డబ్బులు రాగానే ఇస్తానని చెప్పాడు. ఈ క్రమంలో రమణయ్య వద్ద ఉన్న బంగారం ఉంగరంపై ఏడుకొండలు కన్ను పడింది. ఉంగరాన్ని ఎలాగైనా దొంగలించాలని పథకం పన్నాడు. పథకం ప్రకారం అర్ధరాత్రి సమయంలో 12 గంటల తరువాత గొడ్డలి, సుత్తి తోటి రమణయ్యపై దాడి చేశాడు. తర్వాత కత్తితో గొంతులో నాలుగైదు పోట్లు పొడిచాడు. వెంకటరమణయ్య చనిపోయాడని నిర్ణయించుకున్నాడు. మృతుడి చేతికి ఉన్న ఉంగరాన్ని తీసుకెళ్లాడు. మరుసటి రోజు మృతుడికి ఆయన కుమారుడు ఫోన్ చేశాడు. ఆయన ఎంతకీ ఫోన్ లిఫ్‌చేయలేదు. తమ తండ్రి ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని ఇంటికి వెళ్లి చూడాలని మృతుడి కుమారుడు తన మిత్రులకు ఫోన్ ద్వారా తెలిపాడు. వారు ఇంటికి వెళ్లి చూడగా రమణయ్య మృతి చెంది ఉన్నాడు. మృతుడి కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా తాతా ఏడుకొండలు రమణయ్యను హత్య చేసినట్లుగా పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. సోమవారం ఏడుకొండలు అరెస్టుచేశారు. అతని వద్ద నుంచి బంగారపు ఉంగరాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు హత్యకు వినియోగించిన స్టీల్ చాకు, గొడ్డలి, సుత్తిని స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్‌పి తెలిపారు. నాలుగు రోజుల్లోనే హత్య కేసును చేధించిన సింగరాయకొండ సర్కిల్ సిబ్బందిని ఎస్‌పి వి.హర్షవర్ధన్ రాజు ప్రత్యేకంగా అభినందించారు ఈ సమావేశంలో శింగరాయ కొండ ఎస్ఐ సిహెచ్. హజరత్తయ్య, టంగుటూరు ఎస్ఐ వి. నాగమల్లేశ్వరరావు, జరుగుమల్లి ఎస్ఐ బి.మహేంద్ర, శింగరాయకొండ ఎస్ఐ బి.మహేంద్ర పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి శ్రీనివాసరావు

నీటిని తోడేస్తున్నారు

- అడుగంటుతున్న భూగర్జ జలాలు. - చోద్యం చూస్తున్న అధికారులు

ప్రజాశక్తి-టంగుటూరు

జరుగుమల్లి మండలం వావిలేటిపాడు అడ్డ రోడ్డు వద్ద ఉన్న ఐస్ ఫాక్టరీ , రొయ్యల కర్మాగారం యాజమానులు భూగర్భ జలాలను తోడేస్తున్నారు. భావి తరాల ప్రజలకు అందించాల్సిన తాగు నీటిని తమ వ్యాపారం కోసం యథేశ్చగా తోడేస్తున్నారు. అయినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకుండా పేక్షక పాత్ర పోసిస్తున్నారు. ఐస్ ఫాక్టరీ నిర్వాహకులు భూగర్భజలం తోడి ఐస్ తయారీకి వినియోగిస్తున్నారు. రొయ్యల కర్మాగారం నిర్వహకులు రొయ్యల క్లీనింగ్‌కు నీరు పెద్ద ఎత్తున వినియోగిస్తున్నారు. ఐస్ ఫ్యాక్టరీ వారు ఇస్టా రీతిగా బోర్లు వేస్తున్నారు. దీంతో వాల్టా చట్టం ఉల్లంఘనకు గురవుతోంది. నీటిని ఆవసరాలకు మించి వినియోగిస్తున్నారు. అనుమతి లేకుండా ఇష్టా రీతిన బోర్లు తవ్వడంతో భవిష్యత్ తరాలకు నీటి ప్రమాదం పొంచి ఉంది. నీటిని పొదుపు పాటిస్తున్నాం, నీటి ఎద్దడి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటుంన్నామంటూ పాలకులు,అధికారులు ప్రచారం చేస్తున్నారు. అయితే ఆచరణలో అదేమి కనిపించడం లేదు. ఫలితంగా వాల్టా చట్టం ఉల్లంఘనకు గురవుతోంది.

ఐప్ ఫ్యాక్టరీ ఇదే

నిబంధనలు గాలికి...

వాల్టా చట్టం ఉల్లంఘనకు గురవుతుంది. నిబంధనల ప్రకారం బోరు తవ్వాలంటే ముందుగా తహశీల్దారు వద్ద అనుమతి తీసుకోవాల్సి ఉంది. రెవెన్యూ భూగర్భ, జల శాఖ అధికారులను సంప్రదించి అనుమతులు తీసుకున్న తరువాత బోరు ఏర్పాటు చేసుకోవాల్సి ఉంది. జరుగుమల్లి మండలం వావిలేటిపాడు అడ్డ రోడ్డు వద్ద బోర్లు గురించి పట్టించుకొనే వారు కరువయ్యారు. యథేశ్చగా బోర్లు తవ్వి భూగర్భజలాలు తోడేస్తున్నారు. రొయ్యలు, ఐస్ కర్మాగారాలకు నీరు వినియోగిస్తూ భూగర్భ జలాలు కలుషితం చేస్తున్నారు. కలుషిత నీరు పక్కనే ఉన్న వాగులోకి వదులుతున్నారు. ఆ నీటితో భూగర్భ జలాలు సైతం కలుషితం అవుతున్నాయి. కలుషిత నీటి కారణంగా ప్రజలకు రోగాల బారీన పడాల్సి వస్తుంది. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి భూగర్భ జలాలు కలుషితంగా కాకుండా చూడాలని కోరుతున్నారు. అక్రమంగా తోడేస్తున్న భూగర్జజలాలను కాపాడాలని ప్రజలు వేడుకుంటున్నారు.

తహశీల్దారు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

తహశీల్దారుకు టిడిపి నాయకుల వినతి

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఇటుక బట్టీల కారణంగా అనేక సమస్యలకు గురికావాల్సి వస్తుందని, సమస్యను పరిష్కరించాలని కోరుతూ తహశీల్దారు రాజేష్‌కు శింగరాయకొండ మండలం ఊళ్లపాలెం గ్రామ నాయకులు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమరాజుపల్లి రోడ్డు నుంచి ఊళ్లపాలెం, పాకల బింగినపల్లి గ్రామాలకు వెళ్లాంటే ఇసుక బట్టీల కాలుష్యంతో అల్లాడుతున్నట్లు తెలిపారు. బట్టీల నుంచి పొగ కారణంగా ప్రమాదాలు కూడా జరుగుతున్నట్లు తెలిపారు. సమస్యను అనేక సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని తెలిపారు. దీంతో స్పందించిన తహశీల్దారు ఈ ఘటనపై విచారణ జరిపించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యకుడు మించల బ్రహ్మయ్య, పిబి చానల్ చైర్మన్ మందలపు గాంధీ చౌదరి, కనుమళ్ల సొసైటీ చైర్మన్ బైరపనేని మోహన్‌రావు , టిడిపి నాయకులు కూనపరెడ్డి వెంకటసుబ్బారావు సుదర్శి ప్రసాదరావు, బత్తుల రాజగోపాల్‌రెడ్డి, సన్నెబోయిన మాలకొండయ్య, బాయిరెడ్డి మురళి, కానాల బాల, నూతలపాటి చైతన్య, శీలం సుబ్రహ్మణ్యం, షేక్ యస్థాని, చవిడిబోయిన మురళి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మడనూరు నుంచి హైదరాబాద్‌కు బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

ప్రజాశక్తి-కొత్తపట్నం

కొత్తపట్నం మండలం మడనూరు గ్రామం నుంచి వయా కొత్తపట్నం ఒంగోలు మీదుగా హైదరాబాద్‌కు ప్రతిరోజు సర్వీస్ బస్సును నడపాలని కోరుతూ ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి ఒంగోలు డిపో మేనేజర్ శ్రీనివాసరావుకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ కొత్తపట్నం మండలం నుంచి నిత్యం అనేక మంది ప్రయాణికులు హైదరాబాద్‌కు రాకపోకలు సాగిసుంటారని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం మడనూరు నుంచి హైదరాబాద్ సర్వీస్ బస్సు ఏర్పాటు చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.దీంతో స్పందించిన డిఎమ్ మాట్లాడుతూ ఆర్‌ఎంతో మాట్లాడి బస్సును ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎంపిపి వెంట అల్లూరు ఎంపిటిసి శాంతారావు ఉన్నారు.

హోటల్ మౌంట్ రాయల్ ప్రారంభం

ప్రజాశక్తి- కనిగిరి

మండల పరిధిలోని ముప్పాలపాడు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు దిరిశానం పిచ్చిరెడ్డి, కంది మాలకొండారెడ్డి, కుందూరు నారాయణ రెడ్డి హైదరాబాద్ కూకట్ పల్లిలో ఏర్పాటు చేసిన హోటల్ మౌంట్ రాయల్‌ను కనిగిరి మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబూరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ వ్యాపార అభివృద్ధి జరిగి అంచలంచలుగా ఎదగాలని ఆకాంక్షించారు. హోటల్ నిర్వాహకులు కదిరి బాబూరావును శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టి.లక్ష్మీరెడ్డి,ఎస్.నరసారెడ్డి,వెంకటరెడ్డి, చిట్టాల ఆదినారాయణ పాల్గొన్నారు.

బాబూరావును సన్మానిస్తున్న నాయకులు

నిందితులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

ప్రజాశక్తి- ఒంగోలు సిటీ

ఒంగోలు రిమ్స్ వైద్యశాలలో సెక్యూరిటీ గార్డుగా పనిచేసున్న దళిత యువతి అలేఖ్యపై కుల వివక్షతోనే కత్తితో దాడి చేసినట్లు మాదిగ సంక్షేమ పోరాట సమితి అధ్యక్షుడు కొమ్మ సుజన్ మాదిగ, దళిత సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంగళరావు ఆరోపించారు. దాడిలో గాయపడిన అలేఖ్యను సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధుల్లో ఉన్న సమయంలో ఆమె భర్త బాషా ముందస్తు పథకంతో అలేఖ్యపై విచక్షణా రహితంగా దాడి చేసి చంపేందుకు ప్రయత్నించినట్లు తలెఇపారు. నిందితుడు, వారి కుటుంబ సభ్యలపై హత్యాయత్నం, ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అలేఖ్య ఇచ్చిన ఫిర్యాదును మార్చి రాసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రిమ్స్ పోలీస్ ఔట్ పోస్టు కానిస్టేబుల్ ఏడుకొండలను సస్పెండ్ చేయాలని కోరారు.

చలికోట్లు అందజేస్తున్న అధికారులు

ఉత్తమ ఫలితాలు సాధించాలి

ప్రజాశక్తి-చీమకుర్తి : విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, జిల్లా పరిషత్ సిఇఇ చిరంజీవి, స్థానిక సబ్ రిజిస్ట్రార్ మురళి బాబు తెలిపారు. చీమకుర్తిలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గహం విద్యార్థులకు సబ్ రిజిస్టర్ మురళి ఆధ్వర్యంలో చలికోట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం అధికారులు వసతిగహంలో అందుతున్న వసతులను, మరుగుదొడ్లను, వంటగదిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ అరుణ, రైటర్ మందపాటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

నరికి వేసిన చెట్లు

పచ్చని చెట్లు నరికి వేత

ప్రజాశక్తి-పిసిపల్లి : మండల పరిధిలోని మిట్లమీదపాల్లె గ్రామంలో అవెన్యూ ప్లాంటేషన్ పథకంలో భాగంగా ఉపాధి నిదులతో గతంలో గత ఐదు సంవత్సరాల క్రితం రహదారుల వెంబడి మొక్కలు నాటారు. రూ.నాలుగు లక్షలతో ఈ మొక్కలు నాటారు. సుమారు రెండు సంవత్సరాలు పాటు నీరు పోసి మొక్కలను సంరక్షించారు. ఇటీవల కొందరు పొలాలకు అడ్డంగా ఉన్నాయని పేరుతో ఆ చెట్లను నరికి కర్ర వ్యాపారస్తులకు అమ్ముతున్నారు. పదిటన్నుల కర్రలను అమ్మటంతో వెంగళాయపాలెం చెందిన వ్యక్తి ఆది, సోమవారాల్లో , ఆరు చెట్ల నరికి వేశాడు. ఈ విషయాన్ని గమనించిన గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మిట్టపల్లి రైతులు మాట్లాడుతూ పొలాలు వెంబడి చెట్లను కొంతమంది ఉద్దేశపూర్వకంగా అమ్ముకున్నట్లు తెలిపారు. వ్యాపారం కోసం చెట్లు నరికి వేయటం దారుణమన్నారు. వేసవికాలంలో ఈ చెట్లు నిడనిస్తూ అందరికీ ఉపయోగపడుతున్నాయన్నారు. అధికారులు స్పందించి అమ్మిన వారి,పై, చెట్లు నరికి వేసిన వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

సిఐటియు మహాసభలు జయప్రదం చేయండి

ప్రజాశక్తి - రేపల్లె

సిఐటియు అఖిల భారత మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ క్రిస్మస్ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. డాక్టర్ క్రాప రాహుల్ కుమార్ ఆర్థిక సహకారంతో ప్రజా సంఘాలు, సిఐటియు, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆటలు, ముగ్గులు, సాంస్కృతిక పోటీలు మండలంలోని బేతపూడిలో నిర్వహించారు. కార్మిక సమస్యలపై పోరాడే సిఐటియు అన్ని సందర్భాల్లో కార్మికులతో ఉంటుందని అన్నారు. ఐక్యతకు ఆటలు, యువజన మైత్రికి బాటలు అనే నినాదంతో ఆటల పోటీలని సిఐటియు జిల్లా కోశాధికారి సిహెచ్ మణిలాల్ అన్నారు. గ్రామంలో అందరూ ఒక చోట సంతోషంగా గడపటానికి సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో యువతీ, యువకులు, విద్యార్థినీ, విద్యార్థులు,

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు సిహెచ్ మణిలాల్

మహిళలు ఉత్సాహంగా పాల్గొనటం వల్ల పండగ వాతావరణం ఏర్పడిందని అన్నారు. నిత్యం పోరాటాలు నిర్వహించే సిఐటియు అఖిల భారత మహాసభలు విశాఖ పట్నంలో జరుగుతున్న నేపథ్యంలో 2026 జనవరి 4న బహిరంగ సభ జయప్రదం చేయాలని కోరారు. యువత చెడు మార్గాలు కాకుండా విద్యను ఉపయోగించుకుని అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని అన్నారు. డాన్స్, పాటలు, ముగ్గులు, పదేళ్లలోపు బాల, బాలికలకు పరుగు పందెం, లెమన్ స్పూన్, బాల, బాలికలు, మహిళలకు మ్యూజికల్ చైర్స్, నడుస్తూ సూదిలో దారం, యువకులకు స్లో సైకిలింగ్ పోటీలు నిర్వహించి మొదటి మూడు బహుమతులు ఇచ్చారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ కార్యదర్శి కెవి లక్ష్మణరావు, డివైఎఫ్ఐ అధ్యక్షులు సిహెచ్ ప్రకాష్, బి నాగరాజు, సిఐటియు నాయకులు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె ఝాన్సీ, ఐద్వా నాయకులు దానమ్మ, సుదీప్తి, జె ధర్మరాజు, కె ఆశీర్వాదం, డి అగస్టీన్, కె రమేష్ , సిహెచ్ దానియేలు, ఎస్ఎఫ్ఐ నాయకులు ఎం సూర్య ప్రకాష్, వై నవీన్, హేమ నాగశ్రీ, భవాని పాల్గొన్నారు.

ప్రజాశక్తి 2026 క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

'ప్రజాశక్తి' క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - పంగులూరు

ప్రస్తుతం వేగవంతమైన జీవనంలో 'ప్రజాశక్తి' కీలకమైన పాత్ర పోషిస్తుందని, ప్రజాశక్తి ద్వారానే సామాజిక మార్పు జరుగుతుందని సిపిఎం సీనియర్ నాయకులు నాగబోయిన రంగారావు అన్నారు. స్థానిక రోటరీ భవన్లో ప్రజాశక్తి 2026 రంగుల క్యాలెండర్‌ను ఆయన సోమవారం ఆవిష్కరించారు. పత్రికలన్నీ రాజకీయ పార్టీల సొత్తుగా మారిపోయాయని, పేదవాడి ఆక్రందనను తెలియజేసేందుకు ప్రజాశక్తి మాత్రమే ఉందని అన్నారు. రోటరీ అధ్యక్షుడు డాక్టర్ బత్తుల వీరనారాయణ మాట్లాడుతూ ప్రజాశక్తి మొదటి నుండి ప్రజల పక్షం వహిస్తుందని అన్నారు. ఎన్ని ఇబ్బందులున్నా లక్ష్యం వైపే పని చేయాలని కోరారు. రోటరీ కార్యదర్శి, రిటైర్డ్ సైంటిస్ట్ రాయిని రామారావు మాట్లాడుతూ చదువుకునే సమయంలో తాము ప్రజాశక్తి బాటలోనే నడిచామని అన్నారు. ఉద్యోగరీత్యా దూరమైనప్పటికీ ప్రజాశక్తి అంటే తమకు ఇష్టమేనని అన్నారు. సిపిఎం కార్యదర్శి తలపనేని రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రోటరీ సభ్యులు ఇమ్మడిశెట్టి సుబ్బారావు, చిలుకూరి వీరరాఘవయ్య, ఎస్‌కె కాలేశావళి, డాక్టర్ బండారుపల్లి రమేష్, సిపిఎం సీనియర్ నాయకులు రాయిని వినోద్ బాబు పాల్గొన్నారు.

వర్ధంతి సభలో మాట్లాడుతున్న బుచ్చయ్యచౌదరి

రాజేశ్వరి సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి - నగరం

స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల పర్మినెంట్ ప్రెసిడెంట్ రాజేశ్వరి రామకృష్ణన్ ద్వితీయ వర్ధంతి కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి, ఆర్‌టి ఈఐ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ నర్రా వెంకటకృష్ణ ప్రసాద్, సొసైటీ ట్రెజరర్ గాజుల వెంకటేశ్వరరావు మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ అధ్యక్షత వహిం చారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ దూరదృష్టి గల విద్యా సేవామూర్తి రాజేశ్వరి రామకృష్ణన్ నిస్మరించుకునేందుకు ఇక్కడ సమావేశం అయ్యామని రాజేశ్వరి రామకృష్ణన్ విద్యే సమాజాన్ని వెలిగించే దీపమనేఅచంచలమైన నమ్మకంతో అనేక సవాళ్లు ఎదుర్కొని, విద్యా సంస్థ స్థాపించడం ద్వారా వేలాది విద్యార్థుల జీవితాలకు వెలుగునిచ్చారని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనగాని హరికృష్ణ మాట్లాడుతూ రాజేశ్వరి రామకృష్ణన్ విద్య ద్వారా సమాజ సేవ చేసిన మహనీయురాలని అన్నారు. కార్యక్రమంలో పి జయశీల రావు, రిటైర్డ్ కామర్స్ లెక్చరర్, కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ పి గోపీచంద్ స్వామి, రత్న రాజు, సురేష్ బాబు, ప్రకాష్ బాబు, కళాశాల సూపరింటెంట్ పి అమరేష్‌రెడ్డి పాల్గొన్నారు.

బీసీలకు పెద్ద పీట వేసిన చంద్రబాబు

ప్రజాశక్తి - చీరాల

తెలుగుదేశం తాజాగా ప్రకటించిన రాష్ట్ర కమిటీలో బీసీలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం హర్షణీయమని యాదవ సంఘం నాయకులు పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ పిడిసిసి బ్యాంక్ డైరెక్టర్ గడ్డం శ్రీనివాసరావు, యాదవ సంఘం మాజీ పట్టణ అధ్యక్షుడు పాకల వెంకటరావు, వడ్లమూడి ఆదినారాయణ, మచ్చా వెంగళరావు, మసనం రాంబాబు, పాలేటి నాగరాజు మాట్లాడారు. నెల్లూరు జిల్లా టిడిపి అధ్యక్షుడిగా బీద రవిచంద్ర యాదవ్‌ను నియమించడం, బాపట్ల, ఒంగోలు జిల్లాల ప్రధాన కార్యదర్శి పదవులు యాదవ సామాజిక వర్గానికి చెందిన నక్కల రాఘవరావు, కటారి నాగేశ్వరరావుకు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

యుటిఎఫ్ స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - నగరం

తానా సహకారంతో 2600 మంది విద్యార్థులకు 10వ తరగతి స్టడీ మెటీరియల్ ఉచితంగా పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ సభ్యులు ఎంఎం సక్సేనా తానా సేవలు అభినందనీయమని అన్నారు. రేపల్లే, నగరం, చెరుకుపల్లి, నిజాంపట్నం, భట్టిప్రోలు ఐదు మండలాల పరిధిలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఎయిడెడ్, గురుకుల హైస్కూళ్లలోని 2700 మంది 10వ తరగతి విద్యార్థులకు యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉత్తర అమెరికా తెలుగు సంఘం ఆర్థిక సహకారంతో ఉపాధ్యాయ మేధావులచే తయారు చేసిన 2026 యుటిఎఫ్ ఎస్ఎస్‌సి స్టడీ మెటీరియల్ ఉచితంగా పంపిణీ చేశారు. ఉల్లిపాలెం హైస్కూల్ హెచ్ఎం వై రాజేశ్వరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రోటరీ జిల్లా సభ్యులు ఎంఎం సక్సేనా, నగరం, రేపల్లె ఎంఈఓలు కోటేశ్వరరావు, కె సురేష్, రిటైర్డ్ ఎంఈఓ కె హరిబాబు, యూటిఎఫ్ నాయకులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు జి సుబ్రమణ్యం, సిఐటియు జిల్లా కోశాధికారి సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ

స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న దృశ్యం

గ్రామీణ ప్రాంతంలో పేద విద్యార్థులాకు సహకారం అందించే ఉద్దేశంతో పెద్ద మొత్తంలో ఆర్థికంగా సహాయపడుతు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. విద్యార్థులు ఉపయోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎంవి సుబ్రహ్మణ్యం, యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, కె వెంకయ్య, వి సుబ్బారావు, రోటరీ సభ్యులు జి శ్రీనివాసరావు, టిఎస్ రామకృష్ణ, కృష్ణ, ఉల్లిపాలెం స్కూలు ఉపాధ్యాయులు జి మాణిక్యారావు, కిషోర్, సహదేవరావు, చెక్క కోటేశ్వరరావు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న వ్యవసాయ కూలీలు

ఉపాధి హామీ పేరు మార్పుపై నిరసన

ప్రజాశక్తి - మేదరమెట్ల

మండలంలోని రావినూతలలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చడంపై సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం ఆంజనేయులు మాట్లాడుతూ పేదల కోసం సాధించుకున్న మహాత్మా గాంధీ ఉపాధి పథకం పేరు మార్చటంలో బిజెపి ప్రభుత్వం పేదలకు తీవ్రమైన అన్యాయం చేసిందని అన్నారు. ఈ పథకానికి జి రామ్ జి పథకంగా పేరు మార్చటం అనాలోచిత చర్యని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వానికి పేదలపై ఉన్న ప్రేమ ఈ పథకం పేరు మార్పుతో అర్థమవుతుందని అన్నారు. మహాత్మా గాంధీని చంపిన గాడ్సే పేరును ఈ పథకానికి పెట్టడం నీచమైన చర్యని అన్నారు. కార్యక్రమంలో డి మాణిక్యరావు, వై రవీంద్రబాబు పాల్గొన్నారు.

పరిశోధకులు భానుశంకర్‌కు సత్కారం

ప్రజాశక్తి - భటప్రోలు

స్థానిక కెఎస్‌కె ఎడ్యుకేషన్ కాలేజీ ప్రిన్సిపల్, ఆంగ్ల బోధన పద్ధతుల అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా సేవలంది స్తున్న డాక్టర్ బిత్రా భాను శంకర్ విద్య, పరిశోధన రంగాల్లో చూపిన విశిష్ట ప్రతిభకు ఆయనను పద్మశాలియ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. తెనాలి ఎన్జీఒ కల్యాణ మండపంలో నిర్వహించిన సభలో ఆయన విద్యా రంగంలో చేసిన సేవలు, పరిశోధనాత్మక కృషి, అకాడమి నాయకత్వం గుర్తించి ఈ ఘన సత్కారం చేస్తున్నట్లు ఉద్యోగ సంక్షేమ సంఘ సభ్యులు తెలిపారు. ఆయన బహుముఖ ప్రతిభ కలిగిన స్వతంత్ర శాస్త్రవేత్తగా గుర్తింపు పొందారని అన్నారు. ప్రస్తుతం ఆయన పిహెచ్‌డి పరిశోధకులకు మార్గదర్శకత్వం అందిస్తూ, ఎపిఆర్‌సెట్ ద్వారా పీహెచ్‌డీ అడ్మిషన్లు పొందాలనుకునే అభ్యర్థులకు అకాడమిక్ గైడెన్స్

బిట్ర బాను శంకర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

అందిస్తున్నట్లు తెలిపారు. ఈ రంగంలో ఆయన అనుభవం అనేక మంది పరిశోధకులకు దిశానిర్దేశంగా నిలుస్తోందని తెలిపారు. విద్యార్థుల అభ్యున్నతి, ఉపాధ్యాయ శిక్షణ, పరిశోధనాభివృద్ధి రంగాల్లో భాను శంకర్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ సత్కారం ఆయనకు మరింత ప్రేరణగా నిలిచి, భవిష్యత్తులో విద్యా, పరిశోధన రంగాల్లో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

మాట్లాడుతున్న డిడి స్మిత్

చిరుధాన్యాల ద్వారా మహిళలకు ఆర్థికాభివృద్ధి

ప్రజాశక్తి - బాపట్ల

మారుతున్న ప్రజల ఆహార అలవాట్లకు అనుగుణంగా చిరుధాన్యాల ప్రాసెసింగ్ ద్వారా ఆహార ఉత్పత్తులుగా మార్చే ప్రక్రియతో గ్రామీణ మహిళలు ఆర్థికంగా ఆదాయాన్ని మరింతగా పెంచుకోవచ్చని బాపట్ల వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల అసోసియేట్ డీన్ డిడి స్మిత్ అన్నారు. గ్రామీణ మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడమే లక్ష్యంగా స్వయం ఉపాధికి చిరుధాన్యాల ప్రాసెసింగ్, మహిళా సాధికారత అనే అంశంపై కళాశాల్లో మహిళలకు ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. చిరుధాన్యాల ప్రాసెసింగ్ మహిళలకు అత్యంత అనుకూలమైన స్వయం ఉపాధికి మార్గమని అన్నారు. తక్కువ పెట్టుబడి, కొద్ది స్థలం, తక్కువ శక్తితో ఇంటి వద్దనే ప్రారంభించగలిగే అవకాశాలు ఇందులో విస్తారంగా ఉన్నాయని తెలిపారు. మహిళల్లో ఉన్న నైపుణ్యాలను సాంకేతికతతో మేళవిస్తే స్థిరమైన ఉపాధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. శిక్షణలో రాగి, జొన్న, సజ్జ, కొర్రలు, సామలు వంటి చిరుధాన్యాల పోషక విలువలు, ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు జి రవిబాబు, బి శ్రీనివాసులరెడ్డి, కెవిఎస్ రామిరెడ్డి, ఎస్ విష్ణువర్ధన్, కె లావణ్య పాల్గొన్నారు.

బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి - అమృతలూరు

దేశంలో బాల్య వివాహాలు నిర్మూలించేందుకు బాల్య వివాహ ముక్త భారత్ కార్యక్రమం ప్రారంభించి వందరోజుల పాటు కొనసాగుతుందని అమృతలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని ఎ లక్ష్మీదేవి అన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు ఈనెల 27 నుండి మార్చి 8వరకు కొనసాగుతుందని అన్నారు. ఎంపిడిఒ మారుతి శేషమాంబ మాట్లాడుతూ బాల్యవివాహాలు నిర్మూలించడం, బాలికల విద్యా ఆరోగ్యం భద్రత పెంపొందించడం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా చైతన్యం చేస్తున్నట్లు తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో తహశీల్దారు

బాల్య వివాహాల నిర్మూలన ర్యాలీలో అధికారులు

నెహ్రూబాబు, సిడిపిఒ లక్ష్మీదేవి, డిప్యూటీ ఎంపిడిఒ జొన్నలగడ్డ వినయ్ బాబు, ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

22ఏ భూ సమస్య పరిష్కారం కోసం

కలెక్టరేట్‌లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు

కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో ఉన్న 22ఏ భూ సమస్యల పరిష్కరం కోసం జిల్లా కలెక్టరేట్‌లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా 22ఏ భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామ, వార్డు సచివాలయం సర్వీసెస్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని, 22ఏ భూ సమస్యలు పరిష్కారం చేయాలని అర్జీలు తీసుకొని అర్జీదారులు జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్‌కు వస్తుంటారని, 22ఏ భూ సమస్యల తొలగించేందుకు ముందుగా గ్రామ, వార్డు సచివాలయంలో దరఖాస్తులు చేసుకోవాలన్న విషయం అర్జీదారులకు తెలియక వస్తుంటారని అలాంటి వారి కోసం ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో 22 భూ సమస్యల పరిష్కారం కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడంతో ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా 22 ఏ భూ సమస్యల పరిష్కరించుకోవచ్చునని దీన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.

సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఎస్పీ బి.ఉమామహేశ్వర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఆన్‌లైన్ స్టాక్ పెట్టుబడుల పేరుతో జరుగుతున్న మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ప్రజలకు సూచించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 60 మంది అర్జీదారులు కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్తి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు తదితర సమస్యలను జిల్లా ఎస్పీకి విన్నవించుకున్నారు. ఎస్పీ అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించారు. వెంటనే సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి అర్జీలను చట్ట పరంగా వేగవంతంగా విచారించి, నిర్ణీత కాల పరిమితిలో పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ పి.జగదీష్ నాయక్, మహిళా ఎస్ఐ లక్ష్మి రాజ్యం పాల్గొన్నారు.

అపరిచిత లింకులను క్లిక్ చేయొద్దు

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సైబర్ నేరగాళ్లు వినూత్న మార్గాలను ఎంచుకొని ప్రజలను మోసం చేస్తూ బ్యాంకు ఖాతాలను ఖాళీ చేస్తున్నారని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. క్రిస్మస్, నూతన సంవత్సరాలను ఆసరాగా చేసుకొని క్రిస్మస్ గిఫ్ట్, న్యూ ఇయర్ గిఫ్ట్ ల పేరుతో సైబర్ నేరగాళ్లు అపరిచిత లింకులు, ఎపికె ఫైల్స్‌ను ఫేస్‌బుక్, వాట్సాప్, ఇతర సోషల్ మీడియా వేదికలలో పోస్ట్ చేస్తున్నారన్నారు. వాటిని క్లిక్ చేస్తే ఖాతాలోని డబ్బులను సైబర్ నేరగాళ్లు కాజేస్తున్నారని ఎస్పీ తెలిపారు. అపరిచిత లింకులు,ఎపికె ఫైల్స్‌ను క్లిక్ చేసే విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఈ విషయమై ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి జిల్లా ఎస్పీ పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాబోయే క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో ఆన్‌లైన్ షాపింగ్ ప్లాట్‌ఫారంలలో విక్రయాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. దీనిని ఆసరాగా చేసుకొని సైబర్ నేరగాళ్లు అమాయక పౌరులను మోసం చేసి నగదు దోచుకుంటున్నారని పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అపరిచితుల నుండి వచ్చిన లింకులు,ఎపికె ఫైల్స్‌ను క్లిక్ చేయవద్దని, అలాగే మీ వ్యక్తిగత సమాచారం అయిన పాన్, ఆధార్ కార్డ్ ల నంబర్ లు, వాటి ఫోటోలు, బ్యాంకు ఖాతా గురించిన సమాచారం తదితర వివరాలను అపరిచిత లింక్‌లలో పంచుకోవద్దని హెచ్చరించారు. మీ ఫోన్ నంబర్ ఆధారంగా కూడా మీ బ్యాంక్ ఖాతా నుండి డబ్బులు ఖాళీ అయ్యే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ తెలిపారు.

మాజీ కౌన్సిలర్ బ్రహ్మనందం కన్నుమూత

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

నివాళులర్పిస్తున్న ఎంపీ మాగుంట

మాజీ కౌన్సిలర్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం శాశ్వత ధర్మకర్త పేలపోలు బ్రహ్మనందం (71) సోమవారం కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న బ్రహ్మనందం సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆయనకు భార్య చిలకమ్మ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కర్నూలు రోడ్డులోని మఠం బజారు లో చాలా కాలంగా నివాసం ఉంటున్న బ్రహ్మనందం తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ రామకృష్ణ పరమహంస (బిర్రా)కు సోదరుడు.. బ్రహ్మనందం 1996లో ఒంగోలు మున్సిపల్ కౌన్సిలర్‌గా గెలిచారు.. స్నేహశీలిగా పలు సామాజిక కార్యక్రమాలకు కార్యక్రమాలలో పాలుపంచుకునేవారు.. కాంట్రాక్టర్‌గా నగరంలో పలు నిర్మాణాలు చేపట్టారు.. ఆయన మృతికి ఒంగోలు పార్లమెంటు సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి, మాజీ శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, డాక్టర్ బాచిన చెంచుగరటయ్య, ఒంగోలు మార్కెట్ కమిటీ చైర్మన్ సిరిపురం వెంకట్రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి దామచర్ల పూర్ణచంద్రరావు, పి డి సి సి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, వైఎస్ఆర్‌సిపి ఒంగోలు ఇన్చార్జి చుండూరి రవిబాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మారెళ్ళ వివేకానంద, సిపిఎం నాయకులు మాబు,, జాలా అంజయ్య తదితరులు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.

సేవాభావంతో విధులు నిర్వహించాలి..

పోలీసు సిబ్బందికి ఎస్పీ బి.ఉమామహేశ్వర్ సూచన

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎస్పీ బి.ఉమామహేశ్వర్

పోలీస్ అనేది కేవలం ఒక ఉద్యోగం మాత్రమే కాకుండా, సేవ, బాధ్యత, త్యాగంతో కూడిన కర్తవ్యమని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. బాపట్ల జిల్లా ఏఆర్ పోలీస్ కార్యాలయ ఆవరణలో జిల్లా పోలీస్ సిబ్బంది తమ కుటుంబసభ్యులతో కలిసి సంయుక్తంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎస్పీ కుటుంబ సమేతంగా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులతో కలిసి నిర్వహించిన ఈ సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాస్టర్ ఎం. నాతనియేల్ క్రిస్మస్ ఆరాధన నిర్వహించారు. అనంతరం జిల్లా ఎస్పీ సెమీ క్రిస్మస్ కేక్ ను కట్ చేసి, చిన్నారులకు తినిపించి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం క్యాండిల్ సర్వీస్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ కార్యక్రమం కేవలం పండుగ వేడుక మాత్రమే కాకుండా, పోలీస్ శాఖలోని అంకితభావం, సేవాభావం, క్రమశిక్షణ, మానవీయ మౌలిక విలువలను బలంగా ప్రతిబింబించే ముఖ్యమైన సందర్భమన్నారు. క్రిస్మస్ అనగానే ముందుగా గుర్తుకొచ్చేది త్యాగం అని, ఏసుక్రీస్తు తన జీవితం ద్వారా ప్రపంచ మానవాళికి ప్రేమ, సేవ, క్షమ అనే మౌలిక విలువలను బోధించారని పేర్కొన్నారు. ఆ విలువలే నేటి సమాజంలో శాంతి, సమైక్యత, క్రమశిక్షణకు పునాదిగా నిలుస్తాయని తెలిపారు. మన పోలీస్ శాఖ కూడా ఈ మౌలిక సూత్రాలను మార్గదర్శకంగా తీసుకుని పనిచేస్తోందన్నారు.పోలీస్ అంటే కేవలం ఉద్యోగం కాదు, ఇది సేవ, బాధ్యత, త్యాగంతో కూడిన కర్తవ్యమని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది రేయి పగలు తేడా లేకుండా విధులు నిర్వహిస్తూ, యేసు బోధించిన ప్రేమ, క్షమ, సేవ అనే విలువలను పోలీస్ విధుల్లో సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్నామని ఎస్పీఅన్నారు. ఈ పండుగ సిబ్బందిలో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించి, ఆరోగ్యంగా, ఆనందంగా విధులు నిర్వహించేందుకు ప్రోత్సాహం ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇలాంటి సందర్భాలు మనలో మానవీయ కోణాన్ని, మానవీయ విలువలను మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు ముందస్తుగా క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమం అనంతరం నిర్వహించిన ప్రేమ విందులో జిల్లా ఎస్పీ వారి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల డీఎస్పీ జి.రామాంజనేయులు, ఏఆర్ డీఎస్పీ పి.విజయసారథి, ఎస్‌బీ సీఐ జి. నారాయణ, ఆర్ఐలు మౌలుద్దీన్, శ్రీకాంత్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

పన్ను బకాయి చెల్లించకుంటే..

కుళాయి కనెక్షన్లు తొలగించండి..

కమిషనర్ కె.వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

మాట్లాడుతున్న కమిషనర్ కె.వెంకటేశ్వరరావు

ఇప్పటికే బకాయిదారులకు నోటీసులు అందించటం జరిగింది కనుక, ఇప్పటివరకు కొళాయి పన్నుబకాయి ఉన్న కనెక్షన్లను తొలగించాలని కమిషనర్ కె.వెంకటేశ్వరరావు ఆదేశించారు. సోమవారం ఉదయం కుళాయి పన్నుల వసూళ్లపై ఇంజనీరింగ్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, వార్డ్ అడ్మిన్ సెక్రెటరీలు, అమెనిటీ సెక్రెటరీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ కుళాయి పన్నులు వసూళ్లలో ఒంగోలు నగర పాలక సంస్థ చివరి స్థానంలో ఉందని, సిడిఎంఏ ప్రతి వారం కూడా పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి వహించి.. రివ్యూ చేయడం జరుగుతోందని తెలిపారు. కొళాయి పన్నుల వసూళ్లకు సంబంధించి, నగరపాలక సంస్థకి ఇంకా సుమారు 8.5 కోట్ల రూపాయిలు రావాల్సి ఉందన్నారు. ఇందులో అరియర్స్ ఒక్కటే సుమారు రూ.7 కోట్లు వసూలు చేయాల్సి ఉందని తెలిపారు. కనుక ఈ వారం కుళాయి పన్నుల వసూళ్ల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని, కుళాయి పన్నుల వసూళ్లను పెరిగేలా చూడాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ ప్రత్యేక డ్రైవ్ కోసం నగరపాలక సంస్థ ప్రత్యేక టీమ్స్‌ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాటి ప్రకారం ప్రతి రోజు సాయంత్రం తప్పకుండా ఈ కొళాయి పన్ను వసూళ్ల పురోగతి గురించి నగరపాలక సంస్థ కార్యాలయంలో రివ్యూ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆస్తి పన్ను వసూళ్లలో కూడా ఒంగోలు నగర పాలక సంస్థ వెనుకబడి ఉందని, ఆస్తి పన్ను వసూళ్ళని ఈ క్వార్టర్ రివ్యూలో ఇంకను 50 లక్షల రూపాయలు వసూలు చేయాల్సి ఉందని తెలిపారు. సమావేశంలో రెవెన్యూ ఆఫీసర్ విజయ భాస్కర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ క్రాంతి, శ్రీనివాసరావు, నిరూప్, కళ్యాణి, నరేంద్ర, ఏఈ అంజిరెడ్డి, టౌన్ ఇన్స్పెక్టర్ నరసింహారావు, సిబ్బంది పాల్గొన్నారు.

'ఉపాధి' పనులను వేగవంతం చేయాలి..

కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కింద జిల్లాలో నిర్వహించే పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ వీక్షణ సమావేశ మందిరంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జల్ శక్తి అభియాన్ - వర్షపు నీటిని ఒడిసి పట్టు పనులకు సంబంధించి నిజాంపట్నం మండలంలో పనులు తక్కువగా చేయడానికి గల కారణాలపై ఆయన ఆరా తీశారు. జల్ సంచార్ జన్ భాగీరథి పనులకు సంబంధించి పిట్టవానిపాలెం మండలంలో 36 పనులకు గాను 17 పనులు పూర్తి అయినాయని 19 పనులు పూర్తి చేయవలసి ఉందని, పూర్తిచేసిన పనులకు సంబంధించి పోర్టల్ లో ఫోటోలు నమోదు చేయకపోవడం గల కారణాలపై ఆయన ఆరా తీశారు. స్వచ్ఛ ఆంధ్ర విజన్ 2047 సంబంధించి కెపిఐల పై జిల్లా కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. సమావేశంలో డ్వామా పిడి విజయలక్ష్మి, పశు సంవర్ధక శాఖ జెడి వేణుగోపాల్, వీక్షణ సమావేశం ద్వారా హౌసింగ్ పీడీ వెంకటేశ్వర్‌రావు, అన్ని మండల ఏపీవోలు, హౌసింగ్ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్ అర్జీలు గడువులోగా పరిష్కరించాలి

పీజీఆర్ఎస్ అర్జీలు గడువులోగా నాణ్యతతో పరిష్కరించేలా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్ అధికారులు, సిబ్బందితో స్థానిక న్యూ విసి హాల్‌లో కలెక్టర్ సోమవారం సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సేవలు సచివాలయాలు, మీసేవ కేంద్రాల ద్వారా ప్రజలకు అందుబాటులోకి వెళ్లేలా పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు. వంద సేవలు మాత్రమే ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయన్నారు, మరిన్ని సేవలు అందుబాటులో ఉన్న విషయాలపై అవగాహన కల్పించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలపై ఎప్పటికప్పుడు వివరాలు పంపాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరుగుతున్న విషయాలపై రైతులు, ప్రజలకు వివరాలు తెలియపర్చాలన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఉప కలెక్టర్ లవన్న, మెప్మా పిడి ఆనందసత్యపాల్, సిపిఓ షాలేము రాజు, కార్మిక శాఖ అధికారి వెంకట శివప్రసాద్, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలక్ష్మి, కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బంది పాల్గొన్నారు.

కుట్టు మిషన్ అందజేస్తున్న బిఎఫ్ఎ సభ్యులు

ముగిసిన ఉచిత కుట్టు శిక్షణ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

భట్టిప్రోలు ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అద్దేపల్లిలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ తరగతులు సోమవారంతో ముగిశాయి. శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు. బిఎఫ్ఎ సభ్యులు బోలిశెట్టి జయబాబు ఆర్థిక సహాయంతో మూడు విడతల శిక్షణ జరిగిందని సభ్యులు బోలిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా జయబాబు మాట్లాడుతూ ఇటు వంటి ఉపాధి కార్యక్రమాలు మహిళల ఆర్థిక ప్రగతికి దోహద పడతాయని తెలిపారు. శిక్షణ పొందిన మహిళలు జయబాబుకు సన్మానం చేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఒక పేద మహిళకు కుట్టు మెషిన్ ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో బిఎఫ్ఎ ఇసి సభ్యులు దొంతు ఆదినారాయణ, వంగర బాబూజీ, పసుపులేటి శివరామ ప్రసాద్, బొడ్డు నాగమణి పాల్గొన్నారు.

స్పెల్ బి పోటీలు పరిశీలిస్తున్న హెచ్ఎం రామకోటేశ్వరరావు

విద్యార్థులకు స్పెల్‌బీ పోటీలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయి స్పెల్ బి పోటీలు స్థానిక ఎంఇఒ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. పోటీల్లో స్థానిక టీఎం రావు ఉన్నత పాఠశాల 6వ తరగతి విద్యార్థిని ఎస్‌కె సమీరా, 7వ తరగతి విద్యార్థిని కె మమత, 8వ తరగతి విద్యార్థిని కె హర్షిత, 9వ తరగతి విద్యార్థిని ఎస్‌కె అర్షియా, 10వ తరగతి విద్యార్థిని డి యామినీలత విజేతలుగా నిలిచారు. హెచ్ఎం సి రామకోటేశ్వరరావు, జివి సుబ్బారావు, పెదపులి వరు జెడ్‌పి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను ఎంఇఒ నీలం దేవరాజ్ అభినందించారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ

చెరుకుపల్లి : మండల స్థాయి స్పెల్ బి పోటీలు సోమవారం నర్వహించారు. స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో రాంభొట్లపాలెం, విద్యార్థులు వి వర్షిత, ఎల్ యువజ్యోతి జూనియర్ విభాగం లో మొదటి బహుమతి సాధించారు. బహుమ తులు గెలిచిన విద్యార్థులు, ఆంగ్ల ఉపాధ్యాయులు ఇంటూరు సీతారామయ్యను ఎంఇఒలు పి లాజర్, టి నవీన్ కుమార్, హెచ్ఎం వి సుబ్బారావు అభినందించారు.

బైకుపై నుండి పడి ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన తస్నీరు వెంకట రవికుమార్ వ్యక్తిగత పనుల నిమిత్తం అద్దంకిలో తిప్పాబత్తిన రాజబాబును కలిసి తిరిగి ఇద్దరూ గుండ్లపల్లికి వెళ్తున్న సమయంలో ద్విచక్ర వాహనం అద్దంకి, మేదరమెట్ల రోడ్డులోని దేనుకొండ పునరావాస కాలనీ సమీపంలో అదుపుతప్పి కింద పడిపోవడంతో ఇరువురు గాయాల పాలయ్యారు. స్థానికులు 108కు సమాచారం ఇవ్వడంతో ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

'సలగల'కు రెండోసారి పగ్గాలు..

ప్రజాశక్తి - బాపట్ల

తెలుగుదేశం పార్టీని సమర్ధవంతంగా నడపగలిగే సత్తా గల వ్యక్తి సలగల రాజశేఖరబాబుకు రెండో సారి అధ్యక్షులుగా సిఎం చంద్రబాబు నాయుడు పార్టీ పగ్గాలు అప్పగించారు. జిల్లాలో పార్టీని సమర్ధవంతంగా నడపగల గల వ్యక్తిగా అధిష్టానంలో రాజశేఖర్ బాబు గుర్తింపు పొందారు. తెలుగుదేశం ప్రతిపక్షంలో ఉన్న సమయంలో జిల్లాలో పార్టీ శ్రేణులను కూడగట్టి 2024 ఎన్నికల్లో గెలుపుకు జిల్లాలో విశేష కృషి చేశారు. ఆయన పార్టీకి చేస్తున్న సేవలు గుర్తించి జిల్లా అధ్యక్ష పదవిలో నియమించారని టిడిపి వర్గాల్లో చర్చ జరుగుతుంది. టిడిపి జిల్లా అధ్యక్షునిగా రెండోసారి నియమితులైన రాజశేఖర బాబు మాట్లాడుతూ 2013లో తెలుగుదేశంలో చేరినట్లు తెలిపారు. అప్పటి పార్లమెంట్ సభ్యులు మాల్యాద్రితో కలిసి పని చేశారు. 2014 నుండి రకరకాల అవమానాలకు గురయ్యానని అన్నారు. ఆ సమయంలోనే ఏలూరి సాంబశివరావు పరిచయమై చంద్రబాబుకు పరిచయం చేశారని అన్నారు. 2018లోతెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శిగా నియమించారని, అయితే ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న కాలంలో పిసిసి అధ్యక్షులుగా

చంద్రబాబుతో రాజశేఖర బాబు

టి శ్రీనివాస్ ఉన్న కాలంలో కాంగ్రెస్‌లో రాష్ట్ర కార్యదర్శిగా, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పనిచేశానని అన్నారు. రాజకీయ అనుభవంతోపాటు ఆర్గనైజేషన్ పరంగా మంచి పరిచయాలున్న దృష్ట్యా టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. పర్చూరు నియోజకవర్గ పరిశీలకులుగా మండల కమిటీలు వేయడంలో ఏలూరు సాంబశివరావు సహకారంతో అక్కడ పని చేశానని తెలిపారు. తిరుపతి ఉప ఎన్నిక పరిశీలకులుగా, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో చిత్తూరు జిల్లా తంబళ్లపల్లి పరిశీలకులుగా ఆ ఎన్నికల్లో పనిచేశానని అన్నారు. 2024 సాధారణ ఎన్నికలకు ముందు చీరాలలో కరణం బలరాం టిడిపిని వీడి వైసీపీలోకి వెళ్లిపోయారు. తర్వాత చీరాలలో టిడిపి తుడిచిపెట్టుకుపోయిన సమయంలో జెండా మోసే వారే లేని సమయంలో చీరాల నియోజకవర్గం బాధ్యులుగా ఎంతో నమ్మకంతో తనను చంద్రబాబు నియమించారని తెలిపారు. పార్టీని బలోపేతం చేసేందుకు త్రిసభ్య కమిటీ వేశారని తెలిపారు. అందులో పర్చూరు నుండి రావిపూడి సీతయ్య, రేపల్లె నుండి జివి నాగేశ్వరరావు తనతో కలిపి ఒక కమిటీని నియమించారని తెలిపారు. చీరాలలో జెండా పట్టుకునే పరిస్థితి లేని స్థితి నుండి 2024 ఎన్నికల్లో గెలిపించే విధంగా పనిచేసినట్లు తెలిపారు. తనకు బాధ్యతలు అప్పగించిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. చంద్రబాబు, లోకేష్ ఆశీస్సులతో జిల్లాలో ఏడుగురు ఎమ్మెల్యేలు, పార్లమెంటు సభ్యులు సహకారంతో టిడిపి కార్యకర్తల అండదండలతో పార్టీని మరింతగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన చంద్రబాబు, లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

డిజిటల్ జీవ ప్రమాణ పత్రాలు ఇవ్వాలి

ప్రజాశక్తి - ఇంకొల్లు

విశ్రాంతి ఉద్యోగులు డిజిటల్ జీవ ప్రమాణ పత్రాలు సమర్పించాలని చీరాల ఉప ఖజానాధికారి దేవిరెడ్డి రమణారెడ్డి అన్నారు. స్థానిక వీరాంజనేయులు భవనంలో సోమవారం జరిగిన విశ్రాంత ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్ల దినోత్సవం నిర్వహించారు. సభకు కరి కమలేశ్వరరావు అధ్యక్షత వహించారు. ప్రతి నెల మొదటి శనివారం పెన్షనర్ల గ్రీవెన్స్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. తమను కలిసి మాపరిధిలోని తక్షణ పరిష్కారమయ్యే సమస్యలు పరిష్కరించుకోవచ్చని సూచించారు. జనవరి 1 నుండి పెన్షనర్లు తమ లైఫ్ సర్టిఫికేట్లను ఆన్‌లైన్‌లో సమర్పించి పెన్షన్ నిలుపుదల కాకుండా చూసుకోవాలని కోరారు. పెన్షనర్లకు చేస్తున్న సేవలు కొనియాడారు. ఈ సందర్భంగా 75ఏళ్లు నిండిన, 90ఏళ్లు నిండిన పెన్షనర్లను, రు.10116 విరాళం అందజేసిన దాతలను

మాట్లాడుతున్న దేవిరెడ్డి రమణారెడ్డి

ఘనంగా సన్మానించారు. సమావేశంలో అసోసియేట్ అధ్యక్షులు షేక్ కమాలుద్దీన్, కోశాధికారి పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి, మార్టూరు అధ్యక్షులు కొరిటాల రామారావు, ప్రధాన కార్యదర్శి ఎంఎస్ చిట్టిబాబు, వెంకటేశ్వరరావు, అద్దంకి ప్రధాన కార్యదర్శి నిమ్మరాజు నాగేశ్వరరావు, కోశాధికారి వారణాసి రఘురామశర్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు టి మురళీధరన్, ఇంకొల్లు ప్రధాన కార్యదర్శి తగిరిశ వీరాంజనేయులు, భవనం హరేరామిరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

మాట్లాడుతున్న ఎంఇఒ కె శ్రీనివాసరావు

ప్రజాశక్తి - బల్లికురవ

మండలంలోని మల్లాయపాలెం ప్రాథమిక పాఠశాల్లో గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల్లో విద్యార్థులు వివిధ రకాల గణిత నమూనాలు తయారు చేశారు. ఎంఇఒ కె శ్రీనివాసరావు ఇటీవల జరిగిన ఎడ్యుకేషనల్ ఏపీ మెరిట్ స్కాలర్షిప్ పరీక్షల్లో మెయిన్స్‌కు అర్హత సాధించిన ఉయ్యాల రోహిత్, ఉయ్యాల భరత్‌లను, కెరీర్ ఫెస్ట్ 2025లో కెరీర్ రోడ్ మ్యాప్ విభాగంలో జిల్లా స్థాయిలో అర్హత సాధించిన జి శివ గంగాధర్‌ను అభినందించారు.

పంగులూరు : జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా కొండ మంజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో గణిత ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం ఇమ్మడిశెట్టి అనిత మాట్లాడుతూ చిన్న వయసులోనే గణితంలో ఎంతో ప్రగతి సాధించి, గణిత ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన శ్రీనివాస రామానుజన్ అందరికీ ఆదర్శప్రాయుడని అన్నారు. గణిత ఉపాధ్యాయులు కె పద్మావతి, ఎస్‌కె అబ్దుల్ సమద్, ఎ శ్రీనివాసరావు, పి కాలేశవళి, జె కోటేశ్వర నాయక్ పాల్గొన్నారు.

బాపట్ల : గణిత పితామ హుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి స్థానిక లిటిల్ ఫ్లవర్స్, లిటిల్ ఏంజెల్స్, జేమ్స్ హైస్కూలు, ప్రొడిజి విద్యాలయంలో గణిత దినో త్సవ సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు చార్టుల రూపంలో రూపొందించిన గణితాలకు సంబంధించిన ప్రదర్శన ఏర్పాటు చేశారు. డైరెక్టర్ కరీం, జేమ్స్ హై స్కూల్ డైరెక్టర్ విజయ్ కుమార్, ప్రొడిజి ప్రిన్సిపాల్ బ్రాజేష్ కానుంగో, డైరెక్టర్లు ఎం శ్రీనివాసరావు, సిహెచ్ పార్థసారథి, పెదమల్లు ఉదయచంద్రరావు పాల్గొన్నారు.

రామానుజన్‌కు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

ప్రొడిజిలో రామానుజన్ చిత్రపటానికి నివాళి

మాట్లాడుతున్న హెచ్ఎం షేక్ హజ్రత్ అలీ

గణిత మేధావి శ్రీనివాస రామానుజన్

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని బొమ్మనంపాడు జెడ్‌పి ఉన్నత పాఠశాల లో ఇంచార్జి హెచ్ఎం షేక్ హజ్రత్ అలీ అధ్యక్షతన శ్రీనివాస రామానుజన్ 139వ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. గణిత ఉపాధ్యాయులు కెఎన్‌జి శ్రీనివాసరావు మాట్లాడుతూ 1887 డిసెంబర్ 22న జన్మించిన శ్రీనివాస రామానుజన్ 32ఏళ్ల చిన్న వయసులోనే మరణించాడని, అంత చిన్న వయస్సులోనే ప్రపంచ ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్తగా ఎదిగారని తెలిపారు. ప్రతి మనిషి జీవితం గణితంతోనే ముడిపడి వుందని అన్నారు. శ్రీనివాస రామానుజన్ సంఖ్య 1729 ఎంతో ప్రత్యేకమైనదని అన్నారు. దీన్ని హార్డీ రామానుజన్ సంఖ్య అంటారని తెలిపారు. హెచ్ఎం హజ్రత్ అలీ మాట్లాడుతూ 2011లో మద్రాసులో జరిగిన శ్రీనివాస రామానుజన్ 125వ జయంతి సందర్భంగా అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించారని గుర్తు చేశారు. అప్పటి నుండి శ్రీనివాస రామానుజన్ జయంతిని జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. అనంతరం గణిత క్విజ్ నిర్వహించి విద్యార్థినీ విద్యార్థులకు బహుమ తులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె సుబ్బారావు, జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తి, పి వెంకటరావు, కె చక్రపాణి యాదవ్ పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రదర్శన తిలకిస్తున్న ఎంఈఓలు

పర్చూరు : స్థానిక జడ్పీ స్కూల్లో జాతీయ గణిత దినోత్సవం సోమవారం నిర్వహించారు. గణిత ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులు తయారు చేసిన గణిత ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. గణిత పార్కు, అర్థమెటిక్ పార్క్, గణిత సూత్రాలు, విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జీవిత విశేషాలు వివరించారు. మానవ జీవితం గణిత శాస్త్రంతో ముడిపడి ఉన్నదని, ప్రాథమిక విద్యార్థి దశ నుండే గణితాన్ని అర్థం చేసుకొని నేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓలు ఎ శివ కోటేశ్వరరావు, పి వెంకట్రామయ్య, హెచ్ఎం ఎం నాగిరెడ్డి, ఇ రాజశేఖర్, గణిత ఉపాధ్యాయుడు వైవి సుబ్బారావు పాల్గొన్నారు.

బాపట్లలోనే చలానా చెల్లించే సౌకర్యం కల్పించాలి

ప్రజాశక్తి - బాపట్ల

బాపట్ల ప్రాంత ఆటోలకు లైసెన్సులు, బ్రేక్ ఫిట్నెస్ కు చెల్లించాల్సిన చలానా గుంటూరు ఆర్టీఒ కార్యాలయానికి మార్చడంతో ఆటో కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని కార్మిక శక్తి ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు గొలపల పూర్ణచంద్రరావు అన్నారు. గత పాతికేళ్లుగా ఇక్కడి ఆటోలకు లైసెన్సులు, బ్రెడ్ ఫిట్ నెస్‌కు బాపట్ల ఆర్టీఒ కార్యాలయంలో చలానాలు చెల్లించేవారని తెలిపారు. ప్రస్తుతం గుంటూరు వెళ్లాలంటే ఆటో కార్మికుల అనేక వ్యయ ప్రయాసలకు గురికావాల్సి వస్తుందన్నారు. ఈ పనులకు గుంటూరు వెళ్లి రావాలంటే ఒక రోజంతా వృధా అవుతుందని అన్నారు. ఆటో నడుపుకుని జీవించే కార్మికులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు. బాపట్ల ఆర్టీఒ కార్యాలయంలోనే చలానాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ రవాణా కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.

డిటిఓకు వినతి పత్రం అందిస్తున్న ఆటో కార్మికులు

బాపట్ల జిల్లా ఏర్పడ్డాక ఈ పరిస్థితి ఏమిటని ఆటో కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. మహిళలకు ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడంతో ఆటో రవాణా రంగం పూర్తిగా దెబ్బ తిందని అన్నారు. దీనికి తోడు రవాణా శాఖకు చెల్లించాల్సిన చలనాలకు గుంటూరు వెళ్లాలంటే మరింత భారం అవుతుందని అన్నారు. గుంటూరు వెళ్లకుండా ఆటో కార్మికులు చెల్లించే చలానాలు బాపట్లలోనే చెల్లించే విధంగా విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. చీలు రోడ్డు నుండి ఆర్టీఒ కార్యాలయం వరకు ఆటో యూనియన్ నాయకులు ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో దుర్గాప్రసాద్, గోపిరాజు, రత్నబాబు, సుధీర్, వినోద్ పాల్గొన్నారు.

శ్రీరాములు మృత దేహానికి నివాళులర్పిస్తున్న అశోక్ బాబు

వైసిపి నాయకులు శ్రీరాములు మృతి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని అక్కివేరిపాలెంకు చెందిన వైసిపి సీనియర్ నాయకులు గద్దె శ్రీరాములు అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైసీపీ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు వైసీపీ నాయకులతో కలిసి శ్రీరాములు మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అశోక్‌బాబు వెంట ఎంపీపీ డివి లలితకుమారి, బేతాళ వరకుమార్, బేతాళ సురేష్, బుస్సా రాజారత్నం, దావూరి మల్లేశ్వరరావు, దాసరి యేసుపాదం ఉన్నారు.

చీరలు పంపిణీ చేస్తున్న ఆమంచి కృష్ణ మోహన్

పేదలకు చీరలు పంపిణీ

ప్రజాశక్తి - చీరాల

క్రిస్మస్ పండుగ సందర్భంగా స్థానిక ఎన్ఆర్ అండ్ పీఎం ఉన్నత పాఠశాల ఆవరణలో సెమీ క్రిస్మస్ వేడుకలు మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా క్రిస్మస్ సందర్భంగా వృద్ధులు, వితంతువులు, పేదలకు చీరలు పంపిణీ చేస్తుంటానని తెలిపారు. అనివార్య కారణాల వల్ల గతేడాది పంపిణీ చేయలేకపోయినందుకు క్షమించాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా అందజేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కేక్ కటింగ్ క్యాండిల్ సర్వీస్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎంసీ మాజీ చైర్మన్ గ్రేగోరి, ఎఎంసి మాజీ డైరెక్టర్ కె బజ్జిబాబు పాల్గొన్నారు.

వృద్ధులకు చీరలు పంపిణీ చేస్తున్న ఎంపిడిఒ వెంకటరమణ

భట్టిప్రోలు : మండలంలోని పెద్దపులివర్రు సచివాలయం లోని అక్కివారిపాలెంలో సోమవారం జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎంపిడిఒ ఎస్ వెంకటరమణ తన వ్యక్తిగతంగా 30మంది వృద్ధ స్త్రీలకు చీరలు పంపిణీ చేశారు. సెమీ క్రిస్మస్ సందర్భంగా వితంతు మహిళలకు తన వంతు సహాయ సహకారాలు అందించాలనే దృక్పథంతో చీరలు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి డివి లలిత కుమారి, పాస్టర్ పి గోపి, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

చెన్నుపల్లిలో చోరీ

ప్రజాశక్తి -బల్లికురవ

మండలంలోని చెన్నుపల్లి గ్రామ నడిబొడ్డునున్న గుంటుపల్లి హరిబాబు నివాస గృహంలో చోరీ జరిగింది. జీవిత బీమా ఏజెంట్‌గా విధులు నిర్వహిస్తూ నరసరావుపేట, చెన్నుపల్లిలో హరిబాబు నివాసం ఉంటారు. గత పది రోజులుగా కుమార్తె వివాహ విషయమై నరసరావుపేటలోనే నివాసం ఉంటూ చెన్నుపల్లి వచ్చి వెళుతున్నారు. సోమవారం చెన్నుపల్లి వచ్చిన ఆయన చోరి జరిగిన విషయాన్ని గుర్తించారు. వెంటనే స్థానిక పోలీసు స్టేషన్‌లో సమాచారం అందించారు. ఎస్ఐ నాగరాజు కేసు నమోదు చేసి, క్లూస్ టీం బృంధాన్ని రప్పిస్తున్నట్లు తెలిపారు. గ్రామం నడిబొడ్డున గతంలో ఎన్నడు లేని విధంగా చోరీ జరగటంతో గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

క్రీస్తు మార్గం అనుసరణీయం : ఎంఎల్ఏ కొండయ్య

ప్రజాశక్తి - బాపట్ల

శాంతి సమానత్వాన్ని ప్రబోధించిన ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయమని సబ్ రిజిస్ట్రార్ జాన్ మోహన్ కుమార్, సీఐ రాంబాబు అన్నారు. శ్రీ వెంకట భావ పురి రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్జీఒ హోం ఎదురు నిర్వహించిన ఐక్రిస్మస్ వేడుకల్లో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ శాంతి మార్గంలో నడవాలని కోరారు. కార్యక్రమంలో చింతా యేసు రత్నం, బుర్ర ఆంజనేయులు, దర్శి ఇజ్రాయేల్, అసోసియేషన్ అధ్యక్షులు బొట్టు కృష్ణ, కార్యదర్శి ముప్వ రమేష్ బాబు, నర్రా శ్రీనివాసరావు, షేక్ సుభాని, ఒంగోలు రత్తయ్య పాల్గొన్నారు.

చీరాల : పేదలను ఆదుకొని వారి పట్ల జాలి, దయ, మానవత్వం చాటుతూ చేయూత ఇవ్వటమే క్రిస్మస్ పండుగని ఎమ్మెల్యే కొండయ్య అన్నారు. వేటపాలెం వెలుగు కార్యాలయంలో డ్వాక్రా యానిమేటర్స్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

చెరుకుపల్లి : మండలంలోని గుల్లపల్లిలో టీమ్ ఫోనెక్స్ పేరుపై వివిధ ఉద్యోగాల్లో స్థిరపడిన మిత్ర బృందం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో కరుకుట్ల కిరణ్, మెర్సిన్ బాబు దగ్గుమల్లి, ఓగిరాల కృష్ణ ప్రసాద్, దగ్గుమల్లి వంశీనాథ్, దగ్గుమల్లి సాయినాథ్, తలతోటి కమల్ నాథ్, వల్లూరి శ్రీనివాసరావు, మంచాల విక్రాంత్, కోపూరి అనిల్ బాబు, మిక్కిలి రాజేష్ బాబు, బొలగాని హరికృష్ణ, పెరికల జీవన్ బాబు, దోమతోటి లక్ష్మణ్ కుమార్, దగ్గుమల్లి రవి పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకల్లో చీరాల ఎమ్మెల్యే కొండయ్య

బల్లికురవ : సెమీ క్రిస్మస్ వేడుకలు స్థానిక తహశీల్దారు కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేకును తహశీల్దారు రవి నాయక్ కట్‌చేసి ప్రజానీకానికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు ప్రహర్ష, ఆర్ఐ పోతురాజు, విఆర్ఒల సంఘం అధ్యక్షుడు బోడపాటి అశోక్, నాగేశ్వరరావు, కోరేశ్ పాల్గొన్నారు.

క్రీడాకారులను అభినందిస్తున్న టిడిపి నాయకులు

క్రీడాకారులకు అభినందన

ప్రజాశక్తి- సంతమాగులూరు

ఖేల్ ఇండియా, అస్మిత స్ఫూర్తితో క్రీడా రంగంలో మహిళా శక్తిని చాటుతూ రాష్ట్రస్థాయి పతకాలతో మెరిసిన స్థానిక బాలాజీ హై స్కూల్ విద్యార్థినిలను తెలుగుదేశం అధ్యక్షులు చేవూరి వాసురెడ్డి అభినందించారు. బాలాజీ హై స్కూల్ విద్యార్థినిలు రాష్ట్రస్థాయి కరాటే, కిక్ బాక్సింగ్ గర్జన వంటి పోటీల్లో పతకాలు సాధించడం పట్ల ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన విద్యార్థినులకు అభినందనలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆత్మవిశ్వాసం ఉన్న చోట విజయం వెతుక్కుంటూ వస్తుందన్నారు. ఆట ఏదైనా లక్ష్యం గెలవటమేనని అన్నారు. శరీరానికి దృఢత్వం, మనసుకు ధైర్యం ఇచ్చేదే యుద్ధ క్రీడని, తమ ప్రతిభను నిరూపించుకుని పథకాలు సాధించిన రేపటి తరం ఛాంపియన్లను ప్రోత్సహించారు. కార్యక్రమంలో బాలాజీ హై స్కూల్ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, చెన్నారెడ్డి పాల్గొన్నారు.

సూర్యలంక రోడ్డులో కారు బోల్తా

ప్రజాశక్తి - బాపట్ల

కారు బోల్తా పడి నలుగురికి తీవ్ర గాయాలైన సంఘటన సూర్యలంక, బాపట్ల రోడ్డులో ఎయిర్ ఫోర్స్ స్టేషన్ సమీపంలో చాప్టాపై సోమవారం చోటు చేసుకుంది. బాపట్ల రూరల్ సీఐ కె శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం బాపట్ల మండలం ఆసోది వారిపాలెంకు చెందిన ముడుగు రంగారెడ్డి, మర్రి సింహారెడ్డి, మంచాల ఏడుకొండలురెడ్డి, వెదుళ్ళపల్లి కొత్తపాలెంకు చెందిన దొంతిన క్రాంతిరెడ్డి నలుగురు కలిసి క్రాంతిరెడ్డి స్నేహితుడు ఎయిర్ ఫోర్స్ ఉద్యోగికి ఆరోగ్యం బాగా లేకపోవడంతో ఎయిర్ ఫోర్స్ ఆసుపత్రిలో చేర్చేందుకు ఎపి 3డిఆర్ 3661 నెంబరు గల కారులో వస్తున్న క్రమంలో చప్టాపై అంచునవున్న రెయిలింగును ఢీ కొని కారు బోల్తా కొట్టింది. కారులో ప్రయాణిస్తున్న నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే సిఐ శ్రీనివాసరావు ఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను చీరాల గోరంట్ల ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను బాపట్ల ఆర్డిఓ గ్లోరియా, తహశీల్దారు షేక్ సలీమా, సిఐ శ్రీనివాసరావు పరామర్శించారు. ప్రమాదంలో గాయపడిన వారికి ప్రణాపాయం లేదని సీఐ చెప్పారు. కేసు నమోదు చేసి ప్రమాదం జరగడానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

బోల్తాపడ్డ కారు, క్షతగాత్రులు

చీరాలలో భారీ మొబైల్ క్రేన్ దగ్ధం

ప్రజాశక్తి - చీరాల

ఈపురుపాలెం స్ట్రెట్ కట్ట కాలువ వద్ద నిర్మాణంలో ఉన్న ఆర్‌ఓబి వద్ద ప్రమాదం చోటుచేసుకుంది. క్రైన్ ఇంజన్ ఆఫ్‌లో ఉన్నప్పటికీ ఒక్కసారిగా మంటలు ఎగసపడటంతో కాలనీవాసులు భయభ్రాంతులకు గురయ్యారు. క్రేన్‌లో అకస్మాత్తుగా భారీ మంటలు చెలరేగినట్లు స్థానికులు తెలిపారు. ఘటన సమయంలో అక్కడ పనులు జరగకపోవడం, కార్మికులు ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. క్రేన్‌లో భారీగా ఆయిల్ ఉండడంతో మంటలు ఇనుప భాగాల ను చుట్టుముట్టడంతో దట్టమైన పొగ వ్యాపించింది. సమాచారం అందుకున్న రెండో పట్టణ సీఐ నాగభూషణం సంఘటనా స్థలానికి సిబ్బందిని అప్రమత్తం చేశారు.


మంటల్లో దగ్ధం అవుతున్న భారీ మొబైల్ క్రైన్

అగ్నిమాపక సిఐ రామకృష్ణ సంఘటన స్థలంకు చేరుకొని క్రైన్ ఆపరేటర్, సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి గురైన మైబైల్ క్రైన్ రూ.2కోట్లకుపైనే ఉంటుందని తెలిపారు. ఎలాంటి ప్రాణనష్టం లేకపోవడంతో ఊపరిపీల్చుకున్నారు.

వైసిపి ప్రభుత్వ నిర్ణయాలు రైతుల పాలిట శాపాలు

ప్రజాశక్తి - మార్టూరు

కె రామ కోటేశ్వరావు

వైసిపి ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు నేడు రైతుల పాలిట శాపాలుగా మారాయని రైతు సంఘం జిల్లా నాయకులు కందిమళ్ళ రామ కోటేశ్వరావు విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన రీ సర్వే, ఆన్‌లైన్ తప్పుల తడకగా నిర్వహించారని అన్నారు. రెవెన్యూ శాఖ చేసిన తప్పులకు రైతులు బలవుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గత ప్రభుత్వ హయాంలో రెవెన్యూ శాఖ చేసిన తప్పులను సరిదిద్దుకోవటానికి తహశీల్దారు కార్యాలయంలో మాముళ్ళు ఇచ్చుకోలేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ధ్వజమెత్తారు. రైతు సంఘం ప్రతినిధులతో కలిసి కలెక్టర్ వినయ్ కుమార్‌కు తామె ఎదుర్కొంటున్న సమస్యలు విన్నవించారు. గత ప్రభుత్వం తప్పులు తడకగా నిర్వహించిన రీ సర్వే, ఆన్‌లైన్ వల్ల బ్యాంకులో రైతులకు సకాలంలో రుణాలు అందక, ప్రైవేటు ఫైనాన్స్ ద్వారా అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి వ్యవసాయానికి పెట్టుబడులు పెట్టాల్సి వస్తుందని తెలిపారు. తహశీల్దారు కార్యాలయంలో అదనపు సిబ్బందిని నియమించి మొదట సర్వే చేసిన గ్రామాలకు ప్రాధాన్యత కల్పించి తప్పులు తడకగా ఉన్న రెవెన్యూ సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని రైతు సంఘం ప్రతినిధులు కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వీరవల్లి కృష్ణమూర్తి, పేర్ని నాగేశ్వరరావు పాల్గొన్నారు.

● ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి ఆఫీస్ క్యాలెండర్-2026ను కలెక్టర్ రాజాబాబు సోమవారం ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రజాశక్తి సిబ్బంది పాల్గొన్నారు.
- ప్రజాశక్తి, ఒంగోలు కలెక్టరేట్

బాపట్ల జిల్లా అభివృద్ధికి

పర్యాటక రంగం కీలకం

కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పర్యాటక రంగం బాపట్ల జిల్లా అభివద్ధికి కీలకం కానుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. తన పరిధిలో ఉన్న వాటికి కలెక్టర్ అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపారు. కొన్నింటిని పరిశీలన, మరికొన్నింటిని విచారించాలని సంబంధిత అధికారులకు పురమాయించారు. పర్యాటక రంగం సంరక్షణ, స్వచ్ఛత చాలా ప్రాముఖ్యమని కలెక్టర్ చెప్పారు. అధికారులందరూ సమష్టిగా పనిచేస్తేనే జిల్లా అభివద్ధిపై మంచి ఫలితాలు వస్తాయన్నారు. అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని మార్గనిర్దేశం చేశారు. బాపట్ల జిల్లా పర్యాటక రంగంగా అభివద్ధికి మాస్టర్ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. సూర్యలంకలో అభివద్ధి పనులు ఇప్పుడే మొదలయ్యాయన్నారు. భూమి కేటాయింపుపై సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ అధికారుల పనితీరు అభినందనీయమన్నారు. బీచ్‌ల వద్ద ప్రతి సోమవారం పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక డ్రైవ్ జరగాలన్నారు. పీజీఆర్ఎస్ లో నమోదైన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. పీజీఆర్ఎస్ అర్జీలపై విచారణ, తనిఖీ జరగాలన్నారు. వ్యక్తి శాఖలో 150 పెండింగ్‌లో ఉండగా, వివిధ శాఖల్లో పెండింగ్ అర్జీలను పరిష్కరించాలని అధికారులకు చెప్పారు. మండల స్థాయిలో అద్దంకి మండలంలో 760 అర్జీలు పెండింగ్ లో ఉండడంపై ఆరా తీశారు. అన్ని అర్జీలను చిత్తశుద్ధితో తక్షణమే పరిష్కరించాలన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి 3,600 ఇ-ఫైల్స్ చేశారని అభినందించారు. ఐదు శాఖల జిల్లా అధికారులు ఇంతవరకు ఇ-ఫైల్స్ చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రతి కార్యాలయం నుంచి ఇ-ఫైల్స్ విధానాలనే దస్త్రాలు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఉప కలెక్టర్ లవన్న, గుంటూరు డిప్యూటీ సీఈవో కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యం కోసం 'ముస్తాబు'

కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలని, మంచిగా చదువుకోవాలనే ఉద్దేశంతో ముస్తాబు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ముస్తాబు కార్యక్రమాన్ని బాపట్ల పట్టణం డీకే పాలెం మున్సిపల్ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులతో కలిసి రిబ్బన్ కత్తిరించి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. విద్యార్థులు అనారోగ్యానికి దూరంగా ఉండాలని, ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకోవాలని కలెక్టర్ చెప్పారు. ఏకరూప దుస్తులు శుభ్రంగా తొడగటానికి, చేతులు శుభ్రంగా కడగటానికే దోహదపడుతుందన్నారు. మన్యం జిల్లాలోని మారుమూల ప్రాంతాలలోని విద్యార్థులు తరుచూ రోగాల బారిన పడుతున్నారని ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. పాఠశాలలో విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలని ఇందు కొరకే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి శ్రీనివాస్, ఆర్ డి ఓ పి గ్లోరియా, ఎంఈఓ లు డి శ్రీనివాస్ , డి ప్రసాద్ రావు, తహసిల్దార్ సలీమా, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

కల్తీలు ప్రజల ఆరోగ్యానికి హానికరం..

ఆహార పదార్థాలలో కల్తీలు ఉంటే ప్రజల ఆరోగ్యానికి హానికరమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. వినియోగదారుల అవగాహన వారోత్సవాల్లో భాగంగా ఆహార భద్రత నాణ్యతశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన గోడపత్రాలు, కరపత్రాలను జిల్లా కలెక్టర్ సోమవారం కలెక్టరేట్ లో విడుదల చేశారు. నాణ్యంగా సురక్షితమైన ఆహార పదార్థాలతోనే ప్రజల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని కలెక్టర్ చెప్పారు. ఆహార పదార్థాలలో కల్తీలు అధికంగా వస్తున్నందున ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జేసీ భావన వశిష్ట, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఉప కలెక్టర్ లవన్న, డి ఎస్ ఓ జమీర్ బాషా, ఆహార భద్రత తనిఖీ అధికారి ప్రణీత్‌కుమార్ పాల్గొన్నారు.

సహకార రంగ నిర్వీర్యానికి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్ర..

సహకార ఉద్యోగుల హక్కుల కోసం ఒంగోలులో ధర్నా

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకార రంగాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్రలు పన్నుతున్నాయని ఆంధ్రప్రదేశ్ సహకార సంఘం ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక పిలుపులో భాగంగా సోమవారం ఒంగోలులోని పీడీసీసీ బ్యాంకు జిల్లా కార్యాలయం ఎదుట సహకార ఉద్యోగులు భారీ ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాకు సహకార సంఘం ఉద్యోగుల సంఘం సీఐటీయూ అనుబంధ సంఘం జిల్లా అధ్యక్షుడు వి.మనోజ్‌కుమార్ అధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన ఏపీ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.హనుమంతరావు మాట్లాడుతూ, ఇప్పటివరకు రాష్ట్ర పరిధిలో ఉన్న సహకార వ్యవస్థను కేంద్రం తన ఆధీనంలోకి తీసుకునే ప్రయత్నాలను వేగవంతం చేస్తోందని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా నిలబడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం బీజేపీ పెద్దల నిర్ణయాలకు తలవంచి సహకార సంఘాల స్వతంత్రతను దెబ్బతీస్తోందని ఆరోపించారు. సహకార రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉద్యోగులపై పడిందన్నారు.ఉద్యోగుల హక్కులను కాలరాయడానికి లేబర్ కోడ్స్‌ను తీసుకువచ్చి, యూనియన్ హక్కులను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు యూనియన్ గౌరవాధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సహకార ఉద్యోగులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సహకార ఉద్యోగుల రిటైర్మెంట్ వయసును ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే 62 ఏళ్లకు పెంచాలని, ఆరోగ్య బీమాను కనీసం రూ.5 లక్షలకు పెంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీతభత్యాలపై కోతలు విధించడం మానేసి, కనీస వేతనం రూ.26,000 అందరికీ ఇవ్వాలని కోరారు. సహకార ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం, అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని, అధికారుల వేధింపులు, బెదిరింపులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఈ నెల 29న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహించి ఉద్యమాన్ని ఉధతం చేస్తామని హెచ్చరించారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే జనవరి 5 నుంచి నిరవధిక ఆందోళనలకు దిగుతామని స్పష్టం చేశారు.సహకార సంఘాల ఉద్యోగుల సంఘం నాయకులు సురేంద్ర బాబు, అశోక్ కుమార్, ఉదయకిరణ్ ధర్నాకు సంఘీభావం తెలిపి ధర్నా ఉద్దేశించి మాట్లాడారు.అనంతరం సహకార ఉద్యోగులు చర్చి సెంటర్, ప్రకాశం భవన్, మీదుగా, ప్రదర్శనగా నెల్లూరు బస్టాండ్ వరకు వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ర్యాలీ గా పీడీసీసీ బ్యాంకుకు చేరుకుని అధికారులకు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.సత్యశివశంకర్, ప్రధాన కార్యదర్శి జి.రామాంజనేయరెడ్డి, కోశాధికారి కార్తీక్‌రెడ్డి, కన్వీనర్ రామిరెడ్డి, కష్ణచైతన్య, వీరబ్రహ్మం, రమణారెడ్డి, రమేష్, శ్రీనివాసరావు, రంగయ్య, బాలాజీ, ప్రసాద్, అంజిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, పవన్‌కుమార్, సందీప్, రాజేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న హనుమంతరావు

నవీకరించిన పిటిసి ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కానిస్టేబుళ్ల శిక్షణకు ఆధునిక సౌకర్యాలతో నవీకరించిన ఒంగోలు కొత్త మామిడిపాలెంలో ఉన్న జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్ (పిటిసి) ను రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ, పోలీస్ శాఖలో క్రమశిక్షణ, సేవాభావం, ప్రజల పట్ల బాధ్యత అత్యంత ముఖ్యమని తెలిపారు. శిక్షణ దశ నుంచే విలువలతో కూడిన వత్తి నైపుణ్యాలు అలవర్చుకుంటే, భవిష్యత్తులో ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, చట్టాలపై పూర్తి అవగాహన, శారీరక దఢత్వం పోలీస్ ఉద్యోగులకు తప్పనిసరి అని పేర్కొన్నారు.తదనంతరం మంత్రులు, ఒంగోలు ఎంపి, పోలీస్ అధికారులు ట్రైనింగ్ సెంటర్‌లోని బ్యారక్‌లు, తరగతి గదులు, పరేడ్ గ్రౌండ్, శారీరక శిక్షణ విభాగాలు, భోజనశాల తదితర మౌలిక వసతులను పరిశీలించటంతోపాటు, ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతగా మంత్రులు, అధికారులు ట్రైనింగ్ సెంటర్ పరిసరాల్లో మొక్కలు నాటారు. ఆధునిక శిక్షణతో పాటు క్రమశిక్షణ, ప్రజాసేవ పట్ల నిబద్ధత కలిగిన పోలీస్ సిబ్బంది తయారయ్యే దిశగా ఈ కేంద్రం కీలక పాత్ర పోషిస్తుంది.కార్యక్రమంలో ఒంగోలు మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ వి.వి. రమణ కుమార్, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఎఆర్ డిఎస్పీ కె.శ్రీనివాసరావు, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

ఆస్తి కోసం..

రికార్డుల్లో అమ్మనే చంపేశాడు.!

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ముండ్లమూరు మండలం, కొమ్మవరం గ్రామానికి చెందిన విప్పల రమాదేవికి భర్త, కీర్తిశేషులు పెద్ద వెంకిరెడ్డి గతంలో ఎకరా 96 సెంట్ల భూమిని 1995లో రిజిస్టర్ చేశారు. ఆ భూమి రమాదేవి పేర రెవెన్యూ రికార్డులలో ఉంది. రమాదేవికి ఇద్దరు కుమార్తెలు, కీర్తిశేషులు తానివర్తి అంజమ్మ, వనకూరి సుబ్బరావమ్మ, కుమారుడు వేణుగోపాలరెడ్డి ఉన్నారు. కుమారుడు వేణుగోపాలరెడ్డి తల్లిని పట్టించుకోకపోవటంతో ఆమె గుంటూరులోని అనురాగ్ వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతోంది. తల్లి గ్రామంలో లేకపోవటంతో వేణుగోపాల్ రెడ్డి రెవెన్యూ అధికారులతో లాలూచీ పడి తల్లి మరణించినట్లు పత్రాలు సృష్టించారు. ఆమె పేరుతో ఉన్న భూమిని తప్పుడు పత్రాలతో సోము చిన్న నాగిరెడ్డి అనే వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేశాడు.

ట్రిబ్యునల్‌లో రమాదేవి ఫిర్యాదు

విషయం తెలుసుకున్న విప్పల రమాదేవి తాను బతికే ఉన్నానని, అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని తల్లిదండ్రులు, సీనియర్ పౌరుల పోషణ, సంక్షేమ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. ట్రిబ్యునల్ ఛైర్మన్, ఒంగోలు ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న నేతృత్వంలో నలుగురు కమిటీ సభ్యులు 2025 నవంబర్ 28న ఇరుపార్టీలతో విచారణ జరిపారు. రమాదేవి కుమార్తె వనకూరి సుబ్బరావమ్మ విచారణకు హాజరై తన తల్లి 2024 మార్చి నుంచి గుంటూరు అనురాగ్ వృద్ధాశ్రమంలో ఉంటుందని, సోదరుడు వేణుగోపాలరెడ్డి తన తల్లి మరణించినటు పత్రాలు తెచ్చి భూమిని అక్రమంగా విక్రయించారని పేర్కొంది. తల్లి ప్రమేయం లేకుండా ఆస్తిని విక్రయించారని, వాటిని రద్దు చేసి ఆమె పోషణకు ప్రతినెలా రూ.30 వేలు ఇవ్వాలని ట్రిబ్యునల్‌ను కోరారు, విచారణ జరిపి అక్రమ రిజిస్ట్రేషన్ జరిగినట్లు ట్రిబ్యునల్ ఛైర్మన్ గుర్తించారు. భూమి అక్రమ విక్రయానికి సహకరించిన ముండ్లమూరు తహశీల్దార్, కొమ్మవరం విఆర్‌ఒపై చర్యలు తీసుకోవాలని ఉన్న తాధికారులకు సిఫార్సు చేశారు. ఈ భూమి అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేస్తున్నట్లు ప్రకటిం చారు. తల్లిదండ్రులు, సీనియర్ పౌరుల పోషణ, సంక్షేమ చట్టం 2007 సెక్షన్ 1, 2 ప్రకారం ప్రతి నెలా 10 లోపు విప్పల రమాదేవి పోషణకు ప్రతి నెలా కుమారుడు వేణుగోపాల రెడ్డి రూ.15 వేలు ఇవ్వాలని ఆదేశిస్తూ ఉత్త ర్వులు జారీ చేశారు. తప్పుడు మరణపత్రాలలో మోసం చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసి రమాదేవి పోషణకు నెలకు 15 వేలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చిన ఆర్డీవోతో పాటు ట్రిబ్యునల్ సభ్యులకు కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.